



# మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

RNI Number TELTEL/2023/85680

సంపుటి : 3 | సంచిక : 350 | ఆగస్టు 21 శుక్రవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

మన దునియా

సంప్రదించండి...

9490056011,9603969335





**మన దునియా,మహబూబాబాద్:ఆగస్టు 20**

మహబూబాబాద్ కలెక్టరేట్ ఎదుట పాలిటెక్నిక్ విద్యార్థులు ధర్నా చేస్తున్న సమయంలో చోటుచేసుకున్న ఘటనపై జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ స్పందించారు. విద్యార్థుల ఆందోళన సమయంలో చోటుచేసుకున్న పరిణామాలపై పోలీసు అధికారులు వివరాలను ఎస్పీకి నివేదించినట్లు తెలుస్తోంది. ధర్నా సందర్భంగా ఓ పోలీసు అధికారి విద్యార్థులతో వ్యవహరించిన తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. విద్యార్థుల ఆందోళనకు దారితీసిన కారణాలు, ఆ సమయంలో చోటుచేసుకున్న పరిణామాలు, పోలీసుల

(మిగతా 2వ పేజీలో..)

## విద్యార్థుల హక్కులను కాలరాయొద్దు: కేటీఆర్

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 20**

విద్యార్థుల పట్ల పోలీసులు అనుచితంగా వ్యవహరించడం సారికాదనిన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళనకు ఆయన మద్దతు తెలుపుతూ ప్రభుత్వ నిర్ణయంతో విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని విమర్శించారు.విద్యార్థుల హక్కులను కాలరాయొద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకొచ్చే నిర్ణయానికి సంబంధించిన జీవో 97ను వెంటనే వెనక్కి తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.



## నా కూతురు వ్యాఖ్యలకు నన్ను బాధ్యురాలును చెయ్యొద్దు: మంత్రి కొండ సురేఖ!

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 20**

సీఎం రేవంత్ రెడ్డి పై తన కూతురు కొండ సుస్మిత చేసిన వ్యాఖ్యలపై మంత్రి కొండ సురేఖ స్పందించారు. పీసీసీ క్రమశిక్షణ కమిటీకి మంత్రి కొండ సురేఖ, వివరణ ఇచ్చారు ఈ మేరకు పీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ ఎంపీ మల్లు రవికి గురువారం ఆమె వివరాణాత్మక లేఖ పంపారు. ఇటీవల తన కుమార్తె కొండా సుష్మిత పటేల్ చేసిన



(మిగతా 2వ పేజీలో..)

## మోదీ, అమిత్ షాల రాజకీయ అధ్యాయం ముగిసింది: రాహుల్ గాంధీ

- ఎన్డీయేలో బీజేపీ ఆధిపత్యం క్షీణించిందన్న రాహుల్
- మోదీ, అమిత్ షా రాజకీయ ఆధిపత్యం తగ్గిందని వ్యాఖ్య
- కాంగ్రెస్, ఇండియా కూటమి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని వెల్లడి

లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలపై మరోసారి విమర్శలు

(మిగతా 2వ పేజీలో..)



## దక్షిణాది రాష్ట్రాలు ఏకతాటిపైకి రావాలి.. మన మధ్య బలమైన సహకారం అవసరం: సీఎం విజయ్

- దక్షిణాది రాష్ట్రాల మధ్య సహకారం పెరగాలన్న సీఎం విజయ్
- డ్రగ్స్ రహిత దక్షిణ భారతం కోసం కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపు
- ఆర్థిక కూటమిగా ఏర్పడి ప్రయోజనాలు కాపాడుకోవాలని సూచన
- నదీ జలాల వివాదాల్లో కోర్టు తీర్పులను అమలు చేయాలని విజ్ఞప్తి

డ్రగ్స్ రవాణాపై ఉమ్మడి పోరాటం, ఆర్థిక కారిడార్ల నిర్మాణం, బ్లూ ఎకానమీ విస్తరణ, దక్షిణాది రాష్ట్రాల ఉమ్మడి ప్రయోజనాల పరిరక్షణ కోసం అన్ని రాష్ట్రాలు సహకారంతో ముందుకు సాగాలని తమిళనాడు

(మిగతా 2వ పేజీలో..)



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం



## నా కూతురు వ్యాఖ్యలకు నన్ను బాధ్యురాలును చెయ్యొద్దు: మంత్రి కొండ సురేఖ!

(మొదటి పేజీ తరువాయి)

వ్యాఖ్యలు పూర్తిగా ఆమె వ్యక్తి గత అభిప్రాయాలని సురేఖ స్పష్టం చేశారు. కుటుంబ బంధాల కారణంగా ఒకరు చేసిన వ్యాఖ్య లకు మరొకరిని రాజకీయంగా బాధ్యు లను చేయడం సరికాదని, ఆమె అభిప్రాయపడ్డారు. కుమార్తె అభిప్రాయా లకు తనను బాధ్యు రాలిని చేయడం న్యాయసూత్రాలకు విరుద్ధమని లేఖలో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం, అధిష్ఠానం నిర్ణయా లు , పార్టీ క్రమశిక్షణా నియమావళిపై తనకు సంపూర్ణ గౌరవం ఉందని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. ఈ వివాదాస్పద వ్యాఖ్యల వ్యవహారం లో తనకు ఎలాంటి ప్రమేయం లేదనే విషయాన్ని క్రమశిక్షణ కమిటీ గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. తన ప్రమేయం లేని అంశంలో జారీ చేసిన ఈ నోటీసును వెంటనే ఉపసంహ రించుకోవాలని కమిటీని కోరారు.

## మహబూబాబాద్ కలెక్టరేట్ వద్ద ఘటనపై ఎస్పీ స్పందన..!

(మొదటి పేజీ తరువాయి)

వ్యవహారశైలిపై పూర్తి వివరాలను పరిశీలిస్తున్నట్లు ఎస్పీ డాక్టర్ శబరీష్ తెలిపారు. ఘటనకు సంబంధించిన వీడియోలు, ఇతర ఆధారాలను పరిశీలించి వాస్తవాలను నిర్ధారించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు సమాచారం. విద్యార్థులతో పోలీసులు సంయమనంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని, అదే సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఆందోళనలను నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ఈ ఘటనపై పోలీసు శాఖ ఎలాంటి చర్యలు తీసుకుంటుందో, పూర్తి విచారణ అనంతరం ఎలాంటి నిర్ణయం వెలువడుతుందో వేచి చూడాల్సి ఉంది.

## మోదీ, అమిత్ షాల రాజకీయ అధ్యాయం ముగిసింది: రాహుల్ గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

గుప్పించారు. ఎన్డీయేలో బీజేపీ రాజకీయ ఆధిపత్యం క్షీణించిందని... మోదీ, అమిత్ షా రాజకీయ ప్రయాణం ముగిసిపోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో బీజేపీకి స్వతంత్రంగా మెజారిటీ లేకపోవడం వల్ల ఆ పార్టీ రాజకీయ శక్తి, పట్టు పూర్తిగా తగ్గిపోయాయని ఆయన విమర్శించారు. గతంలో చూపిన రాజకీయ ఆధిపత్యాన్ని మోదీ, అమిత్ షా జోడీ ఇప్పుడు కోల్పోయిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్షంగా కాంగ్రెస్ పార్టీ, 'ఇండియా' కూటమి మరింత వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని వెల్లడించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల సమస్యలపై పోరాటాన్ని మరింత తీవ్రతరం చేయాలని, రాబోయే సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## సనత్‌నగర్ 'టిమ్స్'లో అందుబాటులోకి ఇన్‌పేషెంట్ సేవలు.. ఓపీకి భారీ స్పందన

హైదరాబాద్ సనత్‌నగర్‌లో ఇటీవల ప్రారంభమైన డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్)లో ఆగస్టు 21, శు క్రవారం నుంచి ఇన్‌పేషెంట్ (ఐపీ) సేవలు ప్రారంభం కానున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ఈ ఆసుపత్రిని ప్రారంభించిన విషయం తెలిసిందే. ప్రారంభోత్సవం సందర్భంగా సందర్శకులు ఆపరేషన్ థియేటర్లు, వార్డులను పెద్ద సంఖ్యలో సందర్శించడంతో బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ ముప్పు ఏర్పడింది. దీనిని నివారించేందుకు యాజమాన్యం ఫ్యూమిగేషన్ ప్రక్రియ చేపట్టింది. గురువారంతో మొదటి దశ ముగియనుండటంతో శుక్రవారం నుంచి ఐపీ సేవలను మొదలుపెట్టనున్నారు. మరికొన్ని దశల్లో ఫ్యూమిగేషన్ పూర్తిచేసి, బ్యాక్టీరియా పూర్తిగా తొలగిపోయిందని నిర్ధారించుకున్న తర్వాత శస్త్రచికిత్సలు కూడా ప్రారంభిస్తారు. ఇందుకు మరో రెండు, మూడు వారాల సమయం పట్టే అవకాశం ఉంది. మరోవైపు, టిమ్స్‌లో ఔట్ పేషంట్ (ఓపీ) సేవలకు రోగుల నుంచి భారీ స్పందన వస్తోంది. ట్రయల్ రన్ సమయంలో రోజుకు 200 మంది రాగా, బుధవారం ఈ సంఖ్య 700 దాటింది. ప్రతిరోజూ ఉదయం 8 నుంచి 12 గంటల వరకు ఓపీ రిజిస్ట్రేషన్లు స్వీకరిస్తూ.. మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్యులు సేవలు అందిస్తున్నారు.




## దక్షిణాది రాష్ట్రాలు ఏకతాటిపైకి రావాలి.. మన మధ్య బలమైన సహకారం అవసరం: సీఎం విజయ్

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి విజయ్ పిలుపునిచ్చారు. మహాబలిపురంలో 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ పలు కీలక అంశాలను ప్రస్తావించారు. దేశ జీడీపీలో 30 శాతానికి పైగా వాటా కలిగిన దక్షిణాది రాష్ట్రాలు తయారీ, ఎగుమతులు, సేవల రంగాల్లో కేంద్రంగా నిలుస్తున్నాయని ఆయన గుర్తుచేశారు.

ఆర్థిక కూటమిగా ఎదగాలి

తయారీ జోన్లు, లాజిస్టిక్స్ పార్కులు, ఫ్రైట్ కారిడార్ల ద్వారా దక్షిణ ప్రాంతం ఒక సమీకృత ఆర్థిక కూటమిగా పనిచేయాలని సీఎం విజయ్ ఆకాంక్షించారు. బెంగళూరులోని బొమ్మసంద్ర నుంచి హోసూర్ వరకు మెట్రో రైలు విస్తరణను స్వాగతించిన ఆయన, ఇది అంతర్రాష్ట్ర సహకారానికి ఒక నమూనా అని అభివర్ణించారు. ఈ పనులను వేగవంతం చేయాలని అధికారులను కోరారు. 'డ్రగ్స్ రహిత దక్షిణ భారతం' కోసం మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై నిఘా సమాచారాన్ని పంచుకుంటూ, కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఆన్‌లైన్‌లో మందుల విక్రయాలపై నియంత్రణ, అనధికార పంపిణీపై చర్యలు తీసుకోవాలని కోరారు.

సముద్ర తీరంతో అభివృద్ధి

దక్షిణాది అభివృద్ధిలో బ్లూ ఎకానమీకి ప్రాధాన్యత ఇవ్వాలని విజయ్ అన్నారు. 1,076 కిలోమీటర్ల తీరప్రాంతం ఉన్న తమిళనాడు.. పోర్టులు, తీరప్రాంత నౌకాయానం, మత్స్య పరిశ్రమ, సముద్ర ఆధారిత పరిశ్రమలు, పర్యాటకం వంటి రంగాల్లో ఇతర రాష్ట్రాలతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉందని ప్రకటించారు.

ఆర్థిక సమాఖ్య విధానంపై మాట్లాడుతూ.. రాబోయే ఫైనాన్స్ కమిషన్ నిధుల కేటాయింపులో రాష్ట్రాల అవసరాలు, పనితీరు రెండింటినీ పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టం చేశారు. జనాభా నియంత్రణలో విజయవంతమైన రాష్ట్రాలకు నష్టం జరగకూడదని, జీఎస్టీ తర్వాత పన్ను రేట్లను నిర్ణయించుకునే స్వేచ్ఛ రాష్ట్రాలకు ఉండాలని అన్నారు.

నీట్, నదీ జలాలపై స్పష్టమైన వైఖరి

అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదాల్లో కోర్టు తీర్పులు, ట్రైబ్యునల్ అవార్డులను అమలు చేయడం ద్వారా దిగువ రాష్ట్రాల హక్కులను కాపాడాలని విజయ్ డిమాండ్ చేశారు. కావేరీ జలాల విషయంలో ఆదేశాలను సకాలంలో అమలు చేయాలని, ముల్లపెరియార్ డ్యామ్ భద్రత, నీటి నిల్వను 152 అడుగులకు పెంచే అంశం న్యాయస్థానాల నిర్ణయాల మేరకే జరగాలని స్పష్టం చేశారు. నీట్ పరీక్షపై తమిళనాడు వ్యతిరేకతను పునరుద్ఘాటించిన ఆయన.. ఇది గ్రామీణ, పేద విద్యార్థులకు నష్టం చేస్తుండటంతో రాష్ట్ర కోటాలోని మెడికల్, డెంటల్, ఆయుష్ సీట్లను 12వ తరగతి మార్కుల ఆధారంగా భర్తీ చేసేందుకు అనుమతించాలని కేంద్రాన్ని కోరారు. జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేసిన కారణంగా డీలిమిటేషన్ ప్రక్రియలో ఏ రాష్ట్రం కూడా పార్లమెంటరీ ప్రాతినిధ్యాన్ని కోల్పోకుండా చట్టపరమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. "బలమైన రాష్ట్రాలతోనే దేశం బలోపేతమవుతుంది. విభేదాలను చర్చలు, పరస్పర గౌరవం, చట్ట పాలన ద్వారా పరిష్కరించుకోవడానికి తమిళనాడు సిద్ధంగా ఉంది" అని ఆయన చెప్పుకొచ్చారు.

## రాహుల్ గాంధీకి హరీశ్ రావు లేఖ.. పొంగులేటిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్

**22ఏ పేరుతో రెవెన్యూ శాఖలో దందాలు, వేధింపులు సాగుతున్నాయన్న హరీశ్**

**ప్రైవేట్ ఆస్తులపై కృత్రిమ వివాదాలు సృష్టిస్తున్నారని మండిపాటు**

**రెవెన్యూ శాఖలో 30 శాతం కమీషన్ల రాకెట్ నడుస్తోందని ఆరోపణ**



తెలంగాణలోని రెవెన్యూ శాఖలో నిషేధిత భూముల (22Aఏ) పేరుతో బహిరంగంగా దందాలు, వేధింపులు సాగుతున్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు సంచలన బహిరంగ లేఖ రాశారు. ఈ అక్రమాలకు కేంద్ర బిందువుగా ఉన్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని తక్షణమే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. చట్టప్రకారం నిషేధిత భూముల రిజిస్ట్రేషన్లు అడ్డుకోవాల్సిన 22ఏ నిబంధనను, ప్రైవేట్ ఆస్తులపై కావాలనే కృత్రిమ వివాదాలు సృష్టించి డబ్బులు గుంజడానికి వాడుకుంటున్నారని హరీశ్ రావు మండిపడ్డారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ నుంచి ప్రారంభించి హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో హెచ్ఎండీఏ (నవీణాా) అనుమతులు ఉన్న వేలాది ప్లాట్లు, నివాసాలను ఏకపక్షంగా నిషేధిత జాబితాలో చేర్చి సామాన్యులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాల క్రితమే క్రమబద్ధీకరించిన అర్బన్ ల్యాండ్ సీలింగ్ (ULC) భూములను, క్లియర్ రిజిస్టర్డ్ పత్రాలు ఉన్న ఆస్తులను మళ్లీ నిషేధిత జాబితాలో చేర్చడం తీవ్ర దుర్మార్గమని విమర్శించారు. రెవెన్యూ శాఖలో ఏకంగా 30 శాతం కమీషన్ల రాకెట్ నడుస్తోందని హరీశ్ రావు ఆరోపించారు. ఒకసారి 22ఏ జాబితాలో పెట్టిన భూములను మళ్లీ తొలగించాలంటే మార్కెట్ విలువలో 30 శాతం కమీషన్లు ఇవ్వాలని దళారులు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. ప్రత్యేకించి ఓఆర్ఆర్ పరిసరాల్లో ఉన్న అత్యంత విలువైన భూములను బ్లాక్ చేసి, రాజకీయ పలుకుబడి ఉన్న బినామీ సంస్థలతో 50:50 జాయింట్ డెవలప్‌మెంట్ అగ్రిమెంట్లకు ఒప్పుకోవాలని యజమానులపై ఒత్తిడి తెస్తున్నారని ధ్వజమెత్తారు. యాదాద్రి జిల్లాలో 40 వేల ఎకరాలను ఈ జాబితాలో పెట్టారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వయంగా బయటపెట్టినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటివరకు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి 22ఏ జాబితాలో కొత్తగా చేర్చిన, అలాగే తొలగించిన ప్రతి భూమి వివరాలపై హైకోర్టు మాజీ న్యాయమూర్తితో స్వతంత్ర విచారణ, ఫోరెన్సిక్ ఆడిట్ జరిపించాలని కోరారు. జిల్లాల వారీగా ఈ నిషేధిత భూముల జాబితాను పబ్లిక్ డొమైన్‌లో ఉంచి పారదర్శకత నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. ఒక అవినీతి మంత్రిని కాపాడేందుకు ప్రజల నమ్మకాన్ని పణంగా పెడుతున్నారని, రాహుల్ గాంధీ వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

## జేఎన్టీయూ స్పాట్ అడ్మిషన్ల సందడి.. నేడు, రేపు కూడా కౌన్సెలింగ్

ఈఏపీసెట్ మూడో విడత కౌన్సెలింగ్ ముగిసిన నేపథ్యంలో, జేఎన్టీయూ పరిధిలోని అనుబంధ ఇంజినీరింగ్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. విద్యార్థుల నుంచి భారీ స్పందన లభిస్తుండటంతో ఈ సీట్లు వేగంగా భర్తీ అవుతున్నాయి. బుధవారం హైదరాబాద్‌లోని యూనివర్సిటీ అడ్మిషన్ల కార్యాలయంలో నిర్వహించిన కౌన్సెలింగ్‌కు సుమారు 200 మంది విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి హాజరయ్యారు. దీంతో క్యాంపస్ ప్రాంగణమంతా విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సందడిగా మారింది. కౌన్సెలింగ్ ప్రారంభమైన కొద్దిసేపటికే జేఎన్టీయూ హైదరాబాద్‌లోని 26 సీట్లు, సుల్తాన్‌పూర్‌లోని 8 సీట్లు పూర్తిగా భర్తీ అయ్యాయి. రేపు (శుక్రవారం) వనపర్తి, కోస్గి, మహబూబాబాద్ కళాశాలలకు అడ్మిషన్ల ప్రక్రియ ఉంటుంది. ఈ కౌన్సెలింగ్ మొత్తం హైదరాబాద్ క్యాంపస్‌లోనే జరుగుతుందని అధికారులు తెలిపారు. సీట్ల కేటాయింపును ఈఏపీసెట్ ర్యాంకు, రిజర్వేషన్ కేటగిరీ మరియు ఇంటర్మీడియట్ మార్కుల మెరిట్ ఆధారంగా చేపడుతున్నారు. ఉదయం 10 గంటల తర్వాత వచ్చిన అభ్యర్థులకు 'ముందు వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యత' ప్రాతిపదికన అవకాశం కల్పిస్తారు. విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లు, అవసరమైన ఫీజుతో కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని అధికారులు సూచించారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు





**ఖానాపూర్ ఆర్సి మన దునియా; జన్నారం ,ఆగస్టు 20:**

మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ 40 ఏళ్ల వయసులోనే భారత ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి దేశంలో అత్యంత పిన్న వయస్కుడైన ప్రధానమంత్రిగా చరిత్ర సృష్టించారని అన్నారు. దేశాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వైపు నడిపించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. కంప్యూటరీకరణ, టెలికమ్యూనికేషన్ రంగాల్లో విప్లవాత్మక మార్పులకు రాజీవ్ గాంధీ పునాది వేశారని, అందుకే ఆయనను భారత సమాచార విప్లవ పితామహుడిగా గుర్తిస్తారని పేర్కొన్నారు. యువతకు రాజకీయ ప్రక్రియలో భాగస్వామ్యం కల్పించే ఉద్దేశంతో ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కూడా ఆయన కృషి చేశారని గుర్తుచేశారు.దేశ ఆధునీకరణకు బాటలు వేసిన రాజీవ్ గాంధీ సేవలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అజ్మీరా నందునాయక్, పట్టణ అధ్యక్షులు మంద రాజేష్, ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఇస్సాక్, ముజాఫర్, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మోహన్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు మామిడిపెల్లి ఇందయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుదిరే వెంకన్న, సీనియర్ నాయకులు మచ్చ శంకరయ్య, ముత్యం సతీష్, సుధాకర్ నాయక్, దూమల్ల రమేష్, షాకిర్, అరే శిరీష్, నర్సింగ్ రావు, బండారి స్వామి, గోవింద్, భాస్కర్, ధర్మ నాయక్, దూమల్ల ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులకు ఫైరింగ్ వెపన్స్‌పై పూర్తి అవగాహన ఉండాలి..: సీపీ సాయి చైతన్య





**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**


పోలీసులకు ఫైరింగ్ వెపన్స్‌పై పూర్తి అవగాహన ఉండాలని సీపీ సాయిచైతన్య పేర్కొన్నారు. జానకంపేట్ ఫైరింగ్ కేంద్రంలో పోలీసు సిబ్బందికి ఫైరింగ్ ప్రాక్టీస్‌ను ఆయన గురువారం పరిశీలించారు. సురక్షితంగా సమర్థవంతంగా వినియోగించాలి.. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. పోలీసులు ఆయుధాలను సురక్షితంగా, సమర్థవంతంగా వినియోగించే విధంగా ప్రాక్టికల్ శిక్షణ పొందాలని సూచించారు. సిబ్బంది నిర్ణీత లక్ష్యాలపై ఫైరింగ్ నిర్వహిస్తూ లక్ష్యసాధన, ఖచ్చితత్వం, ఏకాగ్రత, ఆయుధాల వినియోగ నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితులు, నేరస్తులపై చర్యలు, శాంతిభద్రతల పరిరక్షణ వంటి సందర్భాల్లో పోలీసులు తక్షణమే స్పందించాల్సి ఉంటుందని, అందుకు నిరంతర ఫైరింగ్ ప్రాక్టీస్ ఎంతో అవసరమన్నారు. అదేవిధంగా ఆయుధాలను వినియోగించే సమయంలో భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ అడ్మిన్ఎన్.శుభం ప్రకాష్, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, టాస్క్ ఫోర్స్, సీటీసీ, ట్రాఫిక్, ఏఆర్, హోంగార్డ్స్, ఐటీ ఏసీపీలు, సీఐలు, ధర్పల్లి సిఐ బిక్షపతి. ఎస్?హెచ్?వోలు, పీఎస్?వోలు తదితరులు పాల్గొన్నారు.

# 52 మొబైల్ ఫోన్లు రికవరీ -- యజమానులకు అప్పగింత

**ఎస్పై కళ్యాణి వెల్లడి**

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

నిజామాబాద్ టౌన్--I పోలీస్ స్టేషన్ పరిధిలో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితుల ఫిర్యాదులపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి, మొత్తం 52 మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం జరిగింది. మొబైల్ పోలీస్ సిబ్బందికి యజమానులు కృతజ్ఞతలు తెలిపారు. రికవరీ చేసిన 52 మొబైల్ ఫోన్లను వాటి అసలైన యజమానులను గుర్తించి, ధృవీకరణ అనంతరం సంబంధిత యజమానులకు అప్పగించడం జరిగింది.ప్రస్తుతం మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న సందర్భాల్లో, ఫోన్ ద్వారా ఫోన్‌పే, గూగుల్ పే తదితర డిజిటల్ చెల్లింపు ఖాతాలను దుర్వినియోగం చేసే అవకాశం ఉన్నందున, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే సంబంధిత బ్యాంకు ఖాతాలు, ఫోన్‌పే, గూగుల్ పే తదితర డిజిటల్ చెల్లింపు ఖాతాలను తాత్కాలికంగా బ్లాక్ చేయించుకోవాలి.అలాగే, పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌కు సంబంధించిన వివరాలతో సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేసుకోవాలి. దీనితో పాటు సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేయాలి.ప్రజలు తమ మొబైల్ ఫోన్లు మరియు డిజిటల్ ఖాతాల భద్రత కోసం బలమైన పాస్‌వర్డ్‌లను ఉపయోగించాలని, పాస్‌వర్డ్‌లను ఇతరులతో పంచుకోకూడదని పోలీసులు సూచించారు.మొబైల్ ఫోన్ల రికవరీలో కృషి చేసిన పోలీసు సిబ్బందిని అధికారులు అభినందించారు. ప్రజల భద్రతకు, వారి విలువైన వస్తువుల రికవరీకి పోలీసులు నిరంతరం కృషి చేస్తారని ఇన్స్పెక్టర్, రఘుపతి, ఎస్పై కళ్యాణి, అభినందించారు. ఓ ప్రకటనలో తెలిపారు.




## నేరాల నివారణ నేరస్తుల గుర్తింపు సీసీ కెమెరాలు

- నేను సైతం లో భాగంగా నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు
- దేవాపూర్ ఎస్ఐ గంగారం



**మన దునియా, ఆగస్ట్ 20,మంచిర్యాల జిల్లా**

ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు ఎంతో కీలకమని కాసిపేట మండలం దేవపూర్ ఎస్ఐ గంగారం అన్నారు. గురువారం కాసిపేట మండలంలోని లంబాడి తండా డి లో నివసిస్తున్న అజ్మీర తిరుపతి నేను సైతం లో బాగంగా నూతనంగా నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అజ్మీర తిరుపతి గారిని దేవపూర్ ఎస్ఐ ప్రత్యేకంగా అభినందించి, సన్మానం చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఎస్ఐ గంగారం మాట్లాడుతూ నేరాల నివారణ, నేరస్తుల గుర్తింపు, ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రజల భద్రతలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్థాయి అని తెలిపారు. అజ్మీర తిరుపతి ను ఆదర్శంగా తెసుకొని ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేర నియంత్రణతో పాటు ప్రజల్లో భద్రత భావం పెరుగుతుందని సూచించారు. పోలీసు శాఖకు ప్రజల సహకారం ఉంటే నేరాలను మరింత సమర్థవంతంగా అరికట్ట

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన రాజంపేట

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**





లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన రాజంపేట ఎస్సై ఆంజనేయులు. ప్రజలకు రక్షణ కల్పించవలసిన పోలీస్ అధికారి అడ్డదారి. 30 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండ్ గా పట్టివేత.కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం కేంద్రంలోని చెందిన ఓ వ్యక్తి కేసు విషయంలో స్టేషన్ బెల్ నిమిత్తం రాజంపేట ఎస్సై ఆంజనేయులు ఆశ్రయించాడు ఎస్సై పని చేసి పెడతానంటూ రూ లక్ష డిమాండ్ చేశాడు. చివరికి. రు 50, వేలకు ఒప్పందం కుదురుచుకున్నాడు బాధితుడు గతంలో 20. వేలు ముట్టజెప్పాడు మిగతా రూ 30 వేలు ఇచ్చే క్రమంలో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. పథకం ప్రకారం కామారెడ్డి లోని ఎన్జివోస్ నివాసంలో బాధితుడు నుంచి రాజంపేట ఎస్సై ఆంజనేయులు రు 30, వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్యాండగా పట్టుకున్నారు.

## మిలాద్ ఉన్ నబీ సాధారణ సెలవులో మార్పు!

**మన దునియా,అమరావతి:ఆగస్టు 20**

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ సెలవులకు సంబంధించి కీలక మార్పు చోటుచేసు కుంది. మిలాద్ ఉన్ నబీ, పండగ సాధారణ సెలవు తేదీని సవరిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది, గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 25న సెలవు ఉండగా.. తాజాగా దాన్ని ఆగస్టు 26వ తేదీకి మార్చింది.ముస్లిం మత పెద్దల అభ్యర్థన, నూతన చంద్ర దర్శనాన్ని పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం ఈ మార్పు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సవరించిన ఉత్తర్వులు జారీ చేశారు.గతంలో పాఠశాలలు, ప్రభుత్వ కార్యాల యాలకు సంబంధిం చి విడుదల చేసిన అకడమిక్ క్యాలెండర్‌లో ఆగస్టు 25న మిలాద్ ఉన్- నబీ-పబ్లిక్ హాలిడేగా పేర్కొన్నారు. తాజాగా ప్రభుత్వం ఆ తేదీని సవరిస్తూ కొత్త ఉత్తర్వులు జారీ చేసింది.ఆగస్టు 25 ఆగస్టు 25 మంగళవారం ఇవ్వవలసిన పబ్లిక్ హాలిడేను తాజాగా సవరించిన ఉత్తర్వుల ప్రకారం ఆగస్టు 26, బుధవారం మిలాద్ ఉన్ నబీ పండగ సందర్భంగా సెలవు ప్రకటించింది,మరోవైపు తెలంగాణ ప్రభుత్వం కూడా మిలాద్ ఉన్ నబీ సెలవును ఆగస్టు 26నే ఖరారు చేసింది. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఒకే తేదీన ఈ పండగ సందర్భంగా ప్రభుత్వ సెలవు అమలు కానుంది.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# ప్రభుత్వ సాకేతిక విద్యను ప్రైవేటీకరణ చెయ్యొద్దు!



**మన దునియా,రాజన్న జిల్లా:ఆగస్టు 20**

ప్రభుత్వ సాకేతిక విద్యను ప్రైవేటీకరణ దిశగా తీసుకెళ్లి ప్రయ త్నం చేయవద్దని రాజన్న సిరిసిల్లలో పాలిటెక్నిక్ విద్యార్థు లు ఆందోళనకు దిగారు. శక్తి స్కీమ్‌ను రద్దు చేయడంతో పాటు జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురు వారం విద్యార్థులు భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించారు. పాలిటెక్నిక్ కళాశాల నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు విద్యార్థులు భారీ ర్యాలీగా తరలి వచ్చారు. అనంతరం కలెక్టరేట్ గేటు ముందు బైఠాయించి తమ నిరసనను వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆందోళన నేపథ్యంలో పోలీసు లు భారీగా మోహ రించి, కలెక్టరేట్ గేటు వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశారు.కలెక్టరేట్‌లోకి చొచ్చు కెళ్లేందుకు విద్యార్థు లు ప్రయత్నించడం తో పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, విద్యార్థుల మధ్య కొద్దిసేపు తోపులాట చోటుచేసుకుంది. బారికేడ్లను తోసు కుంటూ ముందుకు వెళ్లేందుకు విద్యార్థు లు ప్రయత్నించారు. ప్రభుత్వం తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించి పాలిటె క్నిక్ విద్యను కాపాడా లని ఎస్ఎఫ్ఐ నాయ కులు డిమాండ్ చేశారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ గడ్డం నగేష్‌కు వినతి పత్రం అందజేశారు.

# ఎస్ఐ--పిసి ఉద్యోగాల ఉచిత శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మన దునియా,ఆగస్టు 20, మంచిర్యాల జిల్లా**

రామగుండం పోలీస్ కమిషనర్, మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లాలోని నిరుద్యోగ అభ్యర్థులకు ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం అందిస్తున్న ఉచిత శిక్షణను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో డి.సి.పి. ఎ.భాస్కర్, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్, బెల్లంపల్లి ఆర్.ఐ. సంపత్ లతో కలిసి ఉచిత శిక్షణ సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న అర్హులైన అభ్యర్థులకు శిక్షణ అందించడం జరుగుతుందని, 90 రోజుల పాటు నిర్వహించే ఈ ఉచిత శిక్షణలో అభ్యర్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందించడంతో పాటు, ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలకు హైదరాబాద్‌కు చెందిన నిపుణులైన ఫ్యాకల్టీ ద్వారా ప్రత్యేక శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఎస్ఐ--పిసి ఎంపిక ప్రక్రియలో కీలకమైన ఈవెంట్స్‌కు సంబంధించి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. అర్థమెటిక్ ఀ రీజనింగ్ సబ్జెక్టు కొరకు వరంగల్ లోని లెజెండ్ ఇన్స్టిట్యూట్ నుండి ఎం.రాధాకృష్ణ, కాకినాడలోని శ్యామ్ ఇన్స్టిట్యూట్ నుండి యాకయ్య, కరీంనగర్ లోని కెఎన్ఆర్ ఇన్స్టిట్యూట్ నుండి గోపి, హైదరాబాద్ లోని యూనిక్ ఇన్స్టిట్యూట్ నుండి జి. రమేష్, బి.ఐ.పి. ఇన్స్టిట్యూట్ నుండి నాగరాజు, జనరల్ స్టడీస్ ఀ కరెంట్ అఫైర్స్ సబ్జెక్టు కొరకు ఆర్.సి. రెడ్డి ఇన్స్టిట్యూట్ నుండి సైదులు, తెలంగాణ హిస్టరీ సబ్జెక్టు కొరకు జయశంకర్ ఇన్స్టిట్యూట్ నుండి రవీందర్, జియోగ్రఫీ సబ్జెక్టు కొరకు హైదరాబాద్ లోని యూనిక్ ఇన్స్టిట్యూట్ నుండి వెంకట్ రెడ్డి, పాలిటి సబ్జెక్టు కొరకు హైదరాబాద్ లోని శ్రీ షైన్ ఇన్స్టిట్యూట్ నుండి శ్రీనివాస్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టుల కొరకు హైదరాబాద్ లోని హెచ్.ఐ.పి. ఇన్స్టిట్యూట్ నుండి రాజు లను ఫ్యాకల్టీగా నియమించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 20వ తేదీ నుండి జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ఈ నెల 31వ తేదీన తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. 8712538278, 9490906773 నెంబర్ల ద్వారా అభ్యర్థులు తమ వివరాలు నమోదు చేసుకోవచ్చని, వాట్సాప్ ద్వారా సైతం వివరాల నమోదు జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోలీస్ ఉద్యోగాల సాధనకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రేఖ నాయక్ పై కేసు నమోదు!

**మన దునియా,నిర్మల్ జిల్లా:ఆగస్టు 20**



సీఎంఆర్ ధాన్యాన్ని పక్కదారి పట్టించా రన్న ఆరోపణలతో నిర్మల్ జిల్లా ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే రేఖ నాయక్ పై పోలీస్ అధికారులు కేసు నమోదు చేశారు. ఖానాపూర్ మండలం సత్తెనపల్లిలో రేఖా నాయక్ పేరిట ఉన్న ఏఆర్ఎస్ రైస్ మిల్లు లో మూడు రబీ సీజన్లకు సంబంధిం చిన 40 కోట్ల విలువైన ధాన్యం పక్కదారి పట్టినట్లు పౌర సరఫరాల శాఖ విజిలెన్స్ అధికా రులు గుర్తించారు. రెండు రోజులుగా అధికారులు ఈ రైస్ మిల్లులో తనిఖీలు చేపట్టారు. ప్రభుత్వానికి అప్పగించాల్సిన ధాన్యాన్ని లెక్కల్లో చూపకుండా మళ్లిం చారని, ప్రభుత్వ ఆస్తిని దుర్వినియో గం చేశారని అధికా రుల నివేదికను రూపొందించారు. రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఫిర్యాదుతో రేఖా నాయక్‌పై క్రైమ్ నంబర్ 165/2026 కింద ఖానాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సిద్దిపేట జిల్లాలో బావిలోకి దూసుకెళ్లిన కారు!

**ఒకే కుటుంబానికి చెందిన నలుగురు జల సమాధి!**

**మన దునియా,సిద్దిపేట జిల్లా:ఆగస్టు 20**



సిద్దిపేట జిల్లాలో అత్యంత విషాదకర ఘటన చోటు చేసుకుంది,దుబ్బాక మండలం అప్పన్న పల్లి గ్రామ శివారులో ఓ కారు బావిలోకి దూసుకెళ్లిన ప్రమాదంలో.. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అక్కడిక క్కడే ప్రాణాలు కోల్పో యారు. బంధువుల అంత్యక్రియలకు వెళ్లి వస్తుండగా అర్ధరాత్రి వేళ ఈ దారుణం జరిగినట్లు తెలుస్తుంది.ఈ ఘటనలో ఇద్దరు చిన్నారులు కూడా ఉండటంతో బల వంతపూర్ గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి. ఒకే కుటుంబంలోని నలుగురిని.. కాలం కారు రూపంలో కబ లించేసింది.సిద్దిపేట జిల్లా దుబ్బాక మం డలం బల్వంతపూర్ కు చెందిన దండుగుల రాజు (30) ఇసుక వ్యాపా రం చేస్తుంటాడు అతని భార్య భాగ్య (25) కుమారుడు నిహాన్స్ (4)కుమార్తె శాన్విక (2)తో కలిసి సిద్దిపేట లో బంధువు దిశదిన కర్మకు హాజరై తిరిగి రాత్రివేళ వస్తుండగా... అప్పన్న పల్లి శివారులోకి రాగానే కారు అదుపు తప్పి బావిలోకి దూసుకెళ్లిం ది కొంతసేపటి తర్వాత జరిగిన ఘటనను గుర్తించిన స్థానికులు పోలీసు లుకు అగ్ని మాపక సిబ్బందికి సమా చారం అందించారు. ఈ క్రమంలోనే రోడ్డు పక్కనే ఉన్న ఓ లోతైన బావిలో కారు పడి ఉండటాన్ని గమనించారు.వెంటనే స్థానికుల సహాయంతో, క్రేన్‌ను రప్పించి కారును బయటకు తీశారు. అయితే అప్పటికే ఘోరం జరిగిపోయిం ది. కారు పూర్తిగా నీటిలో మునిగిపోవ డంతో శ్వాస ఆడక రాజు, భాగ్యతో పాటు ఆ ఇద్దరు పసికందులు కారులోనే ప్రాణాలు కోల్పోయారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# బెంగళూరులో జరిగిన ఈ ఘోరమైన జంట హత్యల కేసు దేశవ్యాప్తం గా తీవ్ర సంచలనం సృష్టించింది.

**మన దునియా,బెంగళూరు:ఆగస్టు 20**

వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడనే కారణంతో హరిణి అనే మహిళ, తన ప్రియుడు వినయ్‌తో కలిసి భర్త అభినందన్‌ను, అలాగే ఈ నేరాన్ని కళ్లారా చూశాడనే కోపంతో కన్న కొడుకు యదువీర్‌ను అతి కిరాతకంగా చంపేసింది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అయిన అభినందన్‌కు, హరిణికి 2021 లో వివాహం జరిగింది. వీరికి నాలుగేళ్ల కుమారుడు యదువీర్ ఉన్నాడు. అయితే 2024 లో హరిణికి స్నాప్‌చాట్ ద్వారా వినయ్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడి, అది కాస్తా వివాహేతర సంబంధానికి దారితీసింది. ఈ విషయం భర్త అభినందన్‌కు తెలియడంతో ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. భర్త తన కాల్ డేటాను సేకరిస్తున్నాడని, తన ప్రేమకు అడ్డుపడు తున్నాడని హరిణి భావించింది అభినందన్ కు బెంగళూరు లోని చిక్కబాణవార ప్రాంతంలో కోట్ల విలువైన మూడు అంతస్తుల ఇల్లు, ఇతర ఆస్తులు ఉన్నాయి. అతడిని చంపేస్తే ఆ ఆస్తి మొత్తం తమకే దక్కుతుందని హరిణి, వినయ్ ప్లాన్ వేశారు. ఆగస్టు 16, ఆదివారం రాత్రి భార్యాభర్తల మధ్య గొడవ జరిగి ఇద్దరూ వేర్వేరు గదుల్లో పడుకున్నారు. ఇదే అదునుగా భావించిన హరిణి, ఇంటి సీసీటీవీ కెమెరాలను ఆఫ్ చేసి ప్రియుడు వినయ్‌ను ఇంటికి పిలిపించింది. అర్ధరాత్రి సమయంలో ఇద్దరూ కలిసి నిద్రిస్తున్న అభినందన్‌పై దాడి చేసి, ఊపిరాడకుండా చేసి దారుణంగా చంపేశారు ఆ సమయంలో శబ్దాలు రావడంతో నాలుగేళ్ల కుమారుడు యదువీర్ నిద్రలేచాడు. తండ్రిని చంపడం చిన్నారి కళ్లారా చూడటంతో, ఎక్కడ తమ బండారం బయటపడుతుందోనని భయపడి, కన్న కొడుకు అని కూడా చూడకుండా దిండుతో ముఖాన్ని నొక్కి ఊపిరాడకుండా చేసి చంపేసింది. హత్య జరిగిన తర్వాత ఇంట్లో ఉన్న రక్తపు మరకలను తుడిచేసి, బట్టలను ఉతికి సాక్ష్యాలను నాశనం చేయడానికి ప్రయత్నించారు. సోమవారం ఉదయం ఏమీ తెలియనట్లు హరిణే స్వయంగా పోలీసుల హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేసి, తన భర్త, కొడుకు నిద్రలోనే స్పందించడం లేదంటూ నాటకమాడింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించగా, అభినందన్ శరీరంపై గాయాలు, ఇద్దరి చెవుల నుండి రక్తం రావడం గమనించి అనుమానించారు. హరిణి మొబైల్ ఫోన్‌లోని కాల్ హిస్టరీ, మెసేజ్‌లు డిలీట్ చేసి ఉండటం, ఆమె చెబుతున్న సమాధానాల్లో పొంతన లేకపోవడంతో పోలీసులు తమదైన శైలిలో విచారించారు. దాంతో తానే ప్రియుడితో కలిసి ఈ దారుణానికి ఒడిగట్టినట్లు హరిణి ఒప్పుకుంది. ప్రస్తుతం బెంగళూరు పోలీసులు హరిణిని, ఆమె ప్రియుడు వినయ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు, కేసు దర్యాప్తు కొనసాగుతోంది.




# ఉపాధ్యాయులకు రక్షణ కల్పించి నిందితులకు కఠిన శిక్ష విధించాలి

**మన దునియా,ఆగస్టు 20,మంచిర్యాల జిల్లా**

ఆగస్ట్ 11వ తేదిన నల్లగొండ జిల్లాలోని నాగార్జున పాఠశాల ప్రిన్సిపాల్ రూపారెడ్డి దారుణ హత్య ఘటనపై మందమర్రి పట్టణ ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులపైనే విద్యార్థులు దాడులకు పాల్పడటం అత్యంత బాధాకరమని సంఘం నాయకులు పేర్కొన్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న డ్రగ్స్ సంస్కృతి, చిన్నారులకు విచ్చలవిడిగా అందుబాటులోకి వస్తున్న సెల్‌ఫోన్లు, సామాజిక మాధ్యమాలు, హింసాత్మక కంటెంట్ విద్యార్థులను పెడదోవ పట్టిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను హతమార్చే స్థాయికి విద్యార్థులు దిగజారడం సమాజానికి తీరని మచ్చ అని అన్నారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, డ్రగ్స్ నిర్మూలనకు ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేశారు. రూపారెడ్డి హత్య ఘటన రాష్ట్రాన్ని కలచివేసిందన్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయురాలిని విద్యార్థులే అత్యంత కిరాతకంగా హత్య చేయడం సమాజం సిగ్గుపడాల్సిన విషయమని పేర్కొన్నారు. చిన్న వయసులోనే విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలై మానవత్వాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల అతిగారాబం, క్రమశిక్షణ లోపం వల్ల విద్యార్థుల్లో బాధ్యతారాహిత్యం పెరుగుతోందని, పాఠశాలల్లో క్రమశిక్షణ అమలు చేసే విషయంలో ఉపాధ్యాయులకు తగిన స్వేచ్ఛ, హక్కులు కల్పించాలని సూచించారు. ఉపాధ్యాయులకు రక్షణ కల్పించడంతో పాటు రూపారెడ్డి హత్య కేసులో నిందితులపై కఠిన చర్యలు తీసుకుని చట్టప్రకారం అత్యంత కఠిన శిక్ష విధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తు, సమాజ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ఉపాధ్యాయులు, పాఠశాలల యాజమాన్యాలు రేపటి బంద్ కు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పెద్దపెల్లి ఉప్పలయ్య ట్రస్మా మండల అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి కర్ణాకర్ రెడ్డి,ట్రెజరర్ కృష్ణ మోహన్,రాష్ట్ర నాయకులు రామ్ వేణు, మందమర్రి మండల గౌరవ అధ్యక్షుడు పోలు శ్రీనివాస్,వెంకటేశ్వర్లు, రవీందర్ పాల్గొన్నారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# చిట్యాలలో రిపోర్టర్‌పై దాడి.. నలుగురు అరెస్ట్

**మన దునియా,చిట్యాల:ఆగస్టు20**

రిపోర్టర్‌పై ఇంట్లోకి చొరబడి దాడి చేసి, ఇంట్లోని సామగ్రిని ధ్వంసం చేసిన కేసులో నలుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. కైలాపూర్ గ్రామ శివారులో నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు భూపాలపల్లి డీఎస్పీ ఏ. సంపత్‌రావు తెలిపారు. దాడికి ఉపయోగించిన స్విఫ్ట్ కారును స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. అరెస్టు చేసిన నిందితులను న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచి పరకాల జైలుకు తరలించినట్లు వెల్లడించారు.

**భూవివాదమే కారణం?**

చింతకుంటరామయ్యపల్లి గ్రామానికి చెందిన బొజ్జం వేణుకు, అబ్బెంగుల రాజయ్యకు మధ్య నవాబుపేట శివారులోని భూమికి సంబంధించి వివాదం కొనసాగుతోంది. ఈ వివాదంపై ఆర్‌బీ న్యూస్ రిపోర్టర్ చిరు అలియాస్ రవీందర్ కథనాలు ప్రసారం చేయడంతో పాటు సోషల్ మీడియా గ్రూపుల్లో ప్రచారం చేస్తున్నారన్న కక్షతో వేణు దాడికి పథకం వేసినట్లు పోలీసులు తెలిపారు.

**ఇంట్లోకి చొరబడి దాడి**

ఆగస్టు 17న భూపాలపల్లిలోని మెడికల్ కళాశాల సమీపంలో జరిగిన వెంచర్ ప్రారంభోత్సవం అనంతరం వేణు తన స్నేహితులతో కలిసి సమావేశమై రవీందర్‌పై దాడికి పథకం వేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలిందని డీఎస్పీ తెలిపారు. అనంతరం వేణు తన మేనమామ మెంగని నటరాజ్‌తో పాటు మరో ఇద్దరు కార్లలో మొత్తం ఎనిమిది మంది చిట్యాలలోని రవీందర్ ఇంటికి వెళ్లినట్లు పేర్కొన్నారు.రవీందర్ తలుపు తీయగానే ఇంట్లోకి చొరబడి దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. గొంతు నులిమి, తలను గోడకు కొట్టడంతో రవీందర్ స్పృహ కోల్పోయినట్లు పేర్కొన్నారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఆయన భార్యను బెదిరించి, ఇంట్లోని టీవీ, ఫ్రిజ్, గ్యాస్ స్టవ్‌ను ధ్వంసం చేసి నిందితులు పరారైనట్లు తెలిపారు.

**అరెస్టయిన నిందితులు**

బొజ్జం వేణు (24), చింతకుంటరామయ్యపల్లి --- ప్రధాన నిందితుడు

మెంగని నటరాజ్ (37), చింతకుంటరామయ్యపల్లి




మొక్కిరాల ప్రణయ్ (29), రియల్ ఎస్టేట్ వ్యాపారి, కొత్తగట్టు, శంకరపట్నం మండలం

గోలి అఖిల్ (30), కాంట్రాక్టర్, ఎల్కతుర్తి

**కారు స్వాధీనం**

దాడికి ఉపయోగించిన తెలుపు రంగు మారుతి స్విఫ్ట్ కారు TS-16-FH-9089ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దాడి అనంతరం వివిధ ప్రాంతాల్లో తప్పించుకుని తిరుగుతున్న నిందితులను చిట్యాల ఎస్సై పోచంపల్లి సతీష్, సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు.

**మరో ఐదుగురి కోసం గాలింపు**

ఈ కేసులో పరారీలో ఉన్న మధువంశి, మహేష్, రాజేష్, ప్రశాంత్, ఆరిఫ్‌ల కోసం దర్యాప్తు కొనసాగుతోందని డీఎస్పీ తెలిపారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని భౌతిక దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.సమావేశంలో చిట్యాల సీఐ డి. మల్లేష్, ఎస్సై పోచంపల్లి సతీష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ది సంక్షోభ ప్రభుత్వం: రాంచందర్ రావు

**మన దునియా,హైదరాబాద్: ఆగస్టు 20**

కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షోభంలో ఉందని విమర్శించారు టీబీజేపీ చీఫ్ రాంచందర్ రావు. విద్యార్థుల జీవితాలతో కాంగ్రెస్ చెలగాటమాడుతోందని ఆరోపించారు. విద్యార్థుల ఫీజు బకాయిలను ప్రభుత్వం ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. విద్యార్థులు రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. వందేమాతరం గేయాన్ని పూర్తిగా ఆలపించకుండా కాంగ్రెస్ దేశ ప్రజలను అవమానిస్తోందని రాంచందర్ రావు మండిపడ్డారు. విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



# చదువుల్లో కాకపోయినా కేసుల్లో రేవంత్ టాప్: అరవింద్

**మన దునియా,హైదరాబాద్ ఆగస్టు 20**

సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు సంబంధించిన అజెండాను ప్రభుత్వం వెల్లడించాలని డిమాండ్ చేశారు ఎంపీ అరవింద్. విదేశాలకు వెళ్లి సీఎం ఏం మాట్లాడతారో స్పష్టం చేయాలని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. భారత వ్యతిరేక శక్తుల సమావేశానికి ఎందుకు వెళ్తున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని అన్నారు. విదేశీ పర్యటనపై పూర్తి వివరాలు ప్రజలకు తెలియజేయాలని కోరారు. చదువుల్లో కాకపోయినా కేసుల్లో రేవంత్ టాప్ అంటూ అరవింద్ విమర్శించారు.



# ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేయాలి: ఈటల

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 20**



తమ ప్రాంతానికి ప్రత్యేక రైలు సర్వీసులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్. ఎంఎంటీఎస్ కోసం రెండు కొత్త స్టేషన్ల ప్రతిపాదనలు పెట్టామని తెలిపారు. భూసేకరణకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిధులు ఇవ్వడం లేదని ఆరోపించారు. బుల్లెట్ ట్రైన్ ప్రతిపాదనలు ఇంకా రూపుదాల్చలేదని, కొందరు ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఈటల రాజేందర్ అన్నారు.

# పొంగులేటి వివరణ ఇవ్వాలి: మహేశ్వర్ రెడ్డి

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 20**



మంత్రి పొంగులేటి చేసిన అవినీతికి సంబంధించిన అన్ని ఆధారాలు తన వద్ద ఉన్నాయని తెలిపారు బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి. ఈ వ్యవహారంపై సీబీఐ విచారణతో పాటు హౌస్ కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ, ప్రజల భూములను లాక్కున్నారని ఆరోపించారు. దీనిపై సీఎం వివరణ ఇస్తారా లేక పొంగులేటి ఇస్తారా అని ప్రశ్నించారు. అసెంబ్లీ మీడియా హాల్‌కు ఎవరు వచ్చినా ఆధారాలు ఇస్తా అని తెలిపారు.

# ధర్పల్లి: 100 డయల్ దుర్వినియోగం 4 రోజుల జైలు

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**




ధర్పల్లి మండలం మైలారం గ్రామానికి చెందిన రాచర్ల రాజు 100 డయల్ను దుర్వినియోగం చేయడంతో ఎస్సై జి.సందీప్ కేసు నమోదు చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ ఎదుట హాజరుపరచగా, నిందితుడికి నాలుగు రోజుల జైలు శిక్ష విధించారు. 100 డయల్ను దుర్వినియోగం చేస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరించారు. ప్రజలు అత్యవసర సమయంలోనే సేవలను వినియోగించుకోవాలని ఎస్సై సందీప్ పత్రికా ప్రకటనలో తెలిపారు. ఎస్సై సందీప్ మాట్లాడుతూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు గుర్తు తెలియని వ్యక్తులకు ఓటిపి నంబర్లు చెప్పవద్దని పేకాట చట్ట వ్యతిరేక కార్యకలాపాలు ఎవరైనా చేపడితే వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించండి వివరాలు గోపియంగా ఉంచబడతాయి. ఎస్సై సందీప్ అన్నారు.

# మల్లుపేట్ గ్రామంలో రూ.40 లక్షల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం.

- **మహిళా సమాఖ్య భవనం, సీసీ రోడ్డు, గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మదన్ మోహన్**

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**




కామారెడ్డి జిల్లాసదాశివనగర్ మండలం, మల్లుపేట్ గ్రామంలో గ్రామాభివృద్ధికి మరో అడుగు పడింది. ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ గ్రామంలో మొత్తం రూ. 40 లక్షల వ్యయంతో నిర్మించిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా లిరూ. 10 లక్షల వ్యయంతో నిర్మించిన మహిళా సమాఖ్య భవనం, రూ. 10 లక్షలతో నిర్మించిన నూతన సీసీ రోడ్డు, అలాగే లిరూ. 20 లక్షలతో



నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవ నాన్ని ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రారంభించారు. మహిళా సంఘాల కార్యకలాపాలకు మహిళా సమాఖ్య భవనం మరింత ఉపయోగకరంగా మారనుండగా, నూతన గ్రామపంచాయతీ భవనం ద్వారా గ్రామ పరిపాలనా సేవలు ప్రజలకు మరింత సౌకర్యవంతంగా. అందనున్న్య. అలాగే సీసీ రోడ్డు నిర్మాణంతో గ్రామ ప్రజల రాకపోకలకు మెరుగైన సౌకర్యం కలగనుంది. గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే మదన్ మోహన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. మల్లుపేట్ గ్రామంలో రూ. 40 లక్షల అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఏసీబీ వలకు చిక్కిన మరో ఉన్నంత అధికారి!

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 20**



ఏసీబీ వలలో మరో ఉన్నతాధికారి చిక్కా రు. భారీ అవినీతి, అక్రమాస్తుల ఆరోప ణల నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఆర్డీవో కార్యాలయం లో అడ్మిన్ అధికారి గా విధులు నిర్వహి స్తున్న శ్రీనివాస్ రెడ్డి, నివాసంలో గురువా రం ఉదయం నుండి ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని అతడి బంధువులు, స్నేహితులకు చెందిన 15 చోట్ల ఏకకాలంలో ఏసీబీ అధికారులు ఈ సోదాలు నిర్వహించారు. ఏసీబీ డీఎస్పీ ఆనంద్ ఆధ్వర్యంలో ఈ సోదాలు కొనసాగుతున్నాయి, ఆస్తులు, నగదు, బంగారంపై శ్రీనివాస్ రెడ్డిని ఏసీబీ అధికా రులు ఆరా తీస్తున్న ట్లు తెలుస్తోంది. శ్రీనివాస్ రెడ్డి గతంలో మహేశ్వరం, బాలా పూర్, శంషాబాద్ ఎమ్మార్వోగా విధులు నిర్వహించారు.

# ఉపసర్పంచుల ఫోరం కార్యకర్తల సమావేశం

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :**




ఉమ్మడి,నిజామాబాద్ జిల్లా ఉప సర్పంచ్ల ఫోరం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఉపసర్పంచ్ ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కార్తీక్, మాట్లాడుతూ ఉప సర్పంచ్ అంతా ఐక్యమత్యంతో ఉంటూ నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లావ్యాప్తంగా పాల్గొన్నారు ఆయా మండల అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ధర్పల్లి మండల ఉప శేఖర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రాజేశ్వర్, ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ ఐదు సంవత్సరాలు సేవ చేసే అవకాశం మనకు ఇచ్చారు ప్రజలు ప్రజలకు నిత్యం ప్రజల కోసం పనిచేసి మంచి పేరు తెచ్చుకుందామని ఆయన అన్నారు.

మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

# షుగర్ ఫ్రీ స్నాక్స్ ఆరోగ్యానికి మంచిదా?




కాలం మారుతున్న కొద్దీ మనం తినే ఆహారంలో కూడా విషపూరిత అంశాలు చేరిపోతున్నాయి. మనం రోజూ తినే ఆహారమే నేడు మనిషి ఎదుర్కొంటున్న అనేక వ్యాధులకు కారణం. మొదట్లో, చెడుకు బానిసలుగా ఉన్నవారు మాత్రమే అనారోగ్యానికి గురవుతారు. అయితే ఇప్పుడు మనం తినే ఆహారంలో కాస్త మార్పు వచ్చినా గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే అవకాశాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఈ మధ్య కాలంలో షుగర్, స్థూలకాయం, క్యాన్సర్ వంటి సమస్యలు పంచదారతో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల వస్తాయని చెప్పారు. అందువల్ల, చాలా మంది ప్రజలు చక్కెర ఆహారాలకు దూరంగా ఉండటం , చక్కెర లేని ఉత్పత్తులను తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని గడుపుతున్నారని అనుకుంటారు. అయితే మనం అనుకున్నట్లుగా చక్కెర రహిత ఉత్పత్తులు నిజంగా ఆరోగ్యానికి మంచివేనా? దీని గురించి నిపుణులు ఏమంటారు? పేరు సూచించినట్లుగా, చక్కెరను ఉపయోగించకుండా చక్కెర రహిత ఉత్పత్తులు తయారు చేయబడతాయి . కానీ తీపి రుచిని అందించడానికి తక్కువ కేలరీలతో ప్రత్యామ్నాయ స్వీటెనర్లను ఉపయోగిస్తారు. అస్పర్టమే సాధారణంగా అటువంటి చక్కెర రహిత ఉత్పత్తులలో ఉపయోగిస్తారు. వీటిని సాధారణంగా చూయింగ్ గమ్ , బేకింగ్ సోడాలో ఉపయోగిస్తారు. అస్పర్టమే కాకుండా, సాచరిన్ , సుక్రలోజ్ కూడా సాధారణంగా చక్కెర రహిత ఉత్పత్తులలో కనిపిస్తాయి. ఇప్పుడు మన ముందున్న ప్రశ్న ఏమిటంటే, చక్కెరను ఉపయోగించకుండా తయారు చేసే ఈ షుగర్ ఫ్రీ ఉత్పత్తుల వినియోగం నిజంగా ఆరోగ్యానికి మంచిదేనా, పోషకాహార నిపుణుడు అమిత గాద్రే ప్రకారం, చక్కెర కంటెంట్ వినియోగంతో పోలిస్తే చక్కెర లేని స్వీట్లు తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదే. ఉత్పత్తులు. కానీ షుగర్ లేదనే కారణంతో ఎక్కువగా తినడం ప్రారంభిస్తే సమస్యలు వస్తాయి. పండుగల సమయంలో తరచుగా భోజనం చేయడంలో తప్పులేదు. ప్రతిరోజూ షుగర్ ఫ్రీ ఉత్పత్తులను తీసుకోవడం ఖచ్చితంగా మంచిది కాదు. షుగర్ ఫ్రీ క్యాండీలలో కూడా మీరు జాగ్రత్తగా ఉండాలి, ఎందుకంటే వాటిలో మీ క్యాలరీలను పెంచే ఇతర పదార్థాలు ఉంటాయి. అమిత ప్రకారం, మీరు వారానికి ఒకసారి చక్కెర లేని ఉత్పత్తిని తీసుకోవచ్చు. మిఠాయిల కోసం మార్కెట్లకు వెళ్లినప్పుడు రెండు రకాల స్వీట్లు దొరుకుతాయి. ఒకదానిలో షుగర్ వాడలేదని రాసి ఉండగా, మరో దానిలో షుగర్ ఫ్రీ అని రాసి ఉంది. మంచి ఆరోగ్యం విషయంలో దేన్ని ఎంచుకోవాలి అనే విషయంలో వినియోగదారులుగా మనం అయోమయం చెందడం సర్వసాధారణం. అయితే రెంటికి ఏమైనా తేడా ఉందా? లేక వీరిద్దరూ మిఠాయిల కోవకు చెందినవారే అనే సందేహం రావడం సహజం. వారు చక్కెరను ఉపయోగించరు లేదా చక్కెర రహితంగా లేబుల్ చేయబడిన ఉత్పత్తులలో చక్కెరకు ప్రత్యామ్నాయంగా ఏ ఇతర ఉత్పత్తిని ఉపయోగించరు. కానీ ఆ మిఠాయిని తయారు చేయడానికి ఉపయోగించే ఇతర పదార్థాలు తీపి భాగం కలిగి ఉండవచ్చు. కానీ షుగర్ ఫ్రీ ఉత్పత్తులలో చక్కెర ఉండదు. బదులుగా, అస్పర్టమే, సాచరిన్ , సుక్రలోజ్ వంటి పైన పేర్కొన్న పదార్థాలు ఉపయోగించబడతాయి. వీటిలో ఏది తినాలనేది మన ఇష్టం.

## ఈ టీలు తాగితే చాలు.. బెల్లీ ఫ్యాట్ కరిగిపోవడం ఖాయం!



ప్రస్తుత రోజుల్లో స్త్రీ పురుషులు చాలామంది అధిక బరువు బెల్లీ ఫ్యాట్ సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే. వీటి కారణంగా చాలామంది వారి సొంత పనులు చేసుకోవడానికి కూడా ఇబ్బంది పడుతూ ఉంటారు.కొన్ని కొన్ని సార్లు ఈ బెల్లీ ఫ్యాట్ కారణంగా బాడీ షేమింగ్ కామెంట్స్ ని కూడా ఎదుర్కోవాల్సి వస్తూ ఉంటుంది. అయితే ఈ బెల్లీ ఫ్యాట్ ని కరిగించుకోవడం కోసం కొన్ని రకాల టీలు బాగా ఉపయోగపడతాయి అని చెబుతున్నారు. ఇంతకీ ఆ టీ లు ఏవి అన్న విషయానికి వస్తే.. బరువు తగ్గడానికి ఉపయోగించే తీలను స్లిమ్మింగ్ టీలు అని పిలుస్తారు. ఈ స్లిమ్మింగ్ టీకి దాని ప్రభావాన్ని అందించే రెండు ప్రాథమిక పదార్థాలు కెఫిన్ , పాలీఫెనాల్స్. అదనపు ట్రైగ్లిజరైడ్‌లను కరిగించే నిర్దిష్ట ఎంజైమ్‌ను ప్రేరేపించడం ద్వారా, పాలీఫెనాల్స్ భాగం శరీరంలో అధిక ట్రైగ్లిజరైడ్ ఏర్పడే ప్రమాదాన్ని తొలగిస్తుందట. అలాగే శరీరంలో కొవ్వును సైతం కరిగిస్తుందని చెబుతున్నారు. కాగా స్లిమ్మింగ్ టీ తాగడం వల్ల జీవక్రియ రేటును పెంచడంలో సహాయపడుతుందట. ఇది శరీరంలో కొవ్వును చాలా తొందరగా కరిగిస్తుందని, ఇది వినియోగించే కేలరీల పరిమాణాన్ని కూడా తగ్గిస్తుందని చెబుతున్నారు. కార్బోహైడ్రేట్లు, చక్కెరలను కొవ్వుగా మార్చకుండా శరీరాన్ని నిరోధిస్తుందట. ఇది శరీరంలో ని కొవ్వు పరిమాణాన్ని తగ్గిస్తుందని, మీరు బరువు తగ్గడానికి కొన్ని సులభమైన కార్యకలాపాలతో స్లిమ్మింగ్ టీని కూడా తాగేస్తే, సులభంగా బరువు తగ్గవచ్చని చెబుతున్నారు వైద్యులు. బయట మార్కెట్లో మనకు అనేక రకాల స్లిమ్మింగ్ టీలు అందుబాటులో ఉన్నాయి. వాటిని తాగడం వల్ల ఈజీగా మీరు అధిక బరువుతో పాటు బెల్లీ ఫ్యాట్ ని కూడా కరిగించుకోవచ్చు.

## ఈ ఫేస్ ప్యాక్ ట్రై చేస్తే చాలు.. నిముషాల్లో స్కిన్ మెరిసిపోవాల్సిందే!

చాలామంది స్త్రీ పురుషులు అందంగా కనిపించడం కోసం వేలకు వేలు డబ్బులు ఖర్చు చేస్తూ ఉంటారు. బ్యూటీ పార్లర్ల చుట్టూ తిరుగుతూ, రకరకాల బ్యూటీ ప్రోడక్టులు ఉపయోగిస్తూ ఉంటారు. ఇంకొందరు సహజంగా కనిపించే అందం కోసం ప్రయత్నిస్తూ ఉంటారు. కొందరు ఫంక్షన్ల కోసం నిమిషాల్లోనే మెరిసిపోయే స్కిన్ కావాలని కోరుకుంటూ ఉంటారు. మరి అలాంటి వాళ్ళు ఎటువంటి ఫేస్ ప్యాక్ ట్రై చేయాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. అందులో మొదటిది శనగపిండి, పసుపు ఫేస్ ప్యాక్ కూడా ఒకటి. ఈ ప్యాక్ చేయడానికి మీరు రెండు టేబుల్ స్పూన్ల శెనగపిండి, ఒక టీస్పూన్ పసుపు పొడిని కలపాలి. పేస్ట్ చేయడానికి పాలు లేదా రోజ్ వాటర్ ఉపయోగించవచ్చు. దీన్ని మీ ముఖానికి అప్లై చేసి 20 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తర్వాత శుభ్రం చేస్తే సరిపోతుందట. మరొక రెమిడీ విషయానికి వస్తే.. బంగాళదుంప అలోవెరా, శెనగపిండి ఫేస్ ప్యాక్.. అయితే ఈ ప్యాక్ చేయడానికి బంగాళదుంప గుజ్జు, అలోవెరా జెల్ , రెండు టేబుల్ స్పూన్ల శెనగపిండిని కలపాలి. మీరు పేస్ట్ చేయడానికి నీటిని ఉపయోగించవచ్చు. ఈ ఇవ్ ఫేస్ ప్యాక్‌ని అప్లై చేసి, మీ చర్మంపై 10 నిమిషాల పాటు ఉంచి, తర్వాత శుభ్రం చేయవచ్చని చెబుతున్నారు. మరో ఫేస్ ప్యాక్ విషయానికి వస్తే.. నిమ్మకాయ టమాటో ఫేస్ ప్యాక్ తో ఇన్స్టాంట్ అందాన్ని పొందవచ్చు అని చెబుతున్నారు. మరి ఈ మిశ్రమాన్ని ఎలా తయారు చేసుకోవాలి అన్న విషయానికి వస్తే.. ఈ ప్యాక్ కోసం, టొమాటో గుజ్జును తీసుకొని, ఒక టీస్పూన్ నిమ్మరసం జోడించాలి. అలా అప్లై చేసి 15 నిమిషాల పాటు అలాగే ఉంచి ఆ తర్వాత ముఖం శుభ్రం చేసుకోవాలి. మెరిసే చర్మం సొంతం కావాలి అనుకున్న వారు కాఫీ పాలు ప్యాక్ ట్రై చేస్తే చాలు. అందుకోసం ఈ రెండు పదార్థాలను 2:1 నిష్పత్తిలో కలిపి, మీ ముఖం మీద అప్లై చేయాలి. పాలలోని లక్షణాలు మీ చర్మానికి స్థితిస్థాపకతను నిర్ధారిస్తాయి. ఇది ముఖంపై ముడతలను తగ్గించడంతో పాటు, ముఖం మెరిసిపోయేలా చేయడంలో సహాయపడుతుందని చెబుతున్నారు.



## ఉద్యోగులు చేయి, మణికట్టు నొప్పితో ఎందుకు బాధపడుతున్నారు..?



నిరంతరం కంప్యూటర్ ముందు కూర్చునే వృత్తి నిపుణులు పని చేయడం సహజం. రోజులో ఎక్కువ భాగం పనికి కేటాయించడం అనేది కొంత మందిలో ఏదో ఒక అవసరం , ఆధునిక జీవనశైలి వలె దీనిని నివారించలేము అనేది కూడా వాస్తవం. చాలా మంది పని నిపుణులు పనిలో ఎక్కువ గంటలు గడపడం వంటి అనేక కారణాల వల్ల వేళ్లు, మణికట్టు, మోచేతులు , చేతుల్లో తీవ్రమైన నొప్పిని అనుభవిస్తారు. ఈ నొప్పిని తనిఖీ చేయకపోతే, ఇది దీర్ఘకాలిక చలనశీలత సమస్యలకు దారి తీస్తుంది. మీరు చేయగలిగే అనేక చేతి వ్యాయామాలు ఉన్నాయి, దీని కోసం డాక్టర్ లేదా ఫిజియోథెరపిస్ట్ మీకు మార్గనిర్దేశం చేయవచ్చు. ఆఫీసుకు వెళ్లేవారిలో చేయి నొప్పికి ఆరు సాధారణ కారణాల గురించి తెలుసుకుందాం. కంప్యూటర్‌ను ఉపయోగిస్తున్నప్పుడు టైపింగ్, మౌస్ ఉపయోగించడం, చేతిని నిరంతరం ఎత్తడం వంటి పునరావృత కదలికలు తరచుగా జరుగుతాయి, ఇది కండరాలు, స్నాయువులు , నరాలలో మంట , మైక్రోట్రామాకు దారితీస్తుంది. ఇది సాధారణంగా మణికట్టు, మోచేతులు , భుజాలను ప్రభావితం చేస్తుంది. కీబోర్డ్ , మౌస్ ఎక్కువసేపు ఉపయోగించడం వల్ల తరచుగా చేతులు , మణికట్టులో నొప్పి వస్తుంది. కొన్నిసార్లు తప్పు టైపింగ్ టెక్నిక్ లేదా గ్రిప్ ఉపయోగించే అవకాశాలు ఉన్నాయి. ఇందుకోసం మధ్యమధ్యలో చిన్నపాటి విరామాలు తీసుకోవడం, చేతులు, చేతులు, భుజాలను సాగదీయడం వంటి సాధారణ వ్యాయామాలు చేయవచ్చు. మీ కుర్చీ చాలా ఎత్తుగా లేదా చాలా తక్కువగా ఉంటే లేదా మీ డెస్క్ , మానిటర్ సరిగ్గా సర్దుబాటు చేయకపోతే, అది మీ మెడ, భుజాలు , చేతుల్లో ఒత్తిడిని కలిగిస్తుంది . ఈ నొప్పి మీ మణికట్టును ప్రభావితం చేసే కార్పల్ టన్నెల్ సిండ్రోమ్ , స్నాయువుల వాపు వంటి టెండినిటిస్ వంటి సమస్యలను కలిగిస్తుంది. మీకు సరిపోయేలా కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం ఈ సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. మీరు విరామం లేకుండా చాలా గంటలు పని చేస్తున్నారని గమనించండి. వ్యాయామం లేకపోవడం లేదా శారీరక శ్రమ లేకపోవడంతో పాటు పెరిగిన పని , ఒత్తిడి తీవ్రమైన నొప్పికి దారి తీస్తుంది. టెన్నిస్ ఎల్బో లేదా గోల్ఫర్స్ ఎల్బో వంటి టెండినిటిస్ (కండరాల వాపు) వంటి పరిస్థితులను నిర్ధారించడానికి మీ వైద్యుడికి వైద్య పరీక్ష సహాయపడుతుంది , ఇవి మోచేయిని ప్రభావితం చేసే సాధారణ సమస్యలు. ముఖ్యంగా పునరావృత కార్యకలాపాలు చేసే వ్యక్తులలో ఈ నొప్పులు సర్వసాధారణం. అలాంటి నొప్పి లేదా అసౌకర్యం ఉంటే, వైద్యుడిని చూడటం మంచిది. ఒక వ్యక్తి పేలవమైన , నిష్క్రియాత్మక జీవనశైలిని నడిపించినప్పుడు , శారీరక శ్రమలకు తక్కువ సమయం ఇచ్చినప్పుడు, వారు కండరాల నొప్పి సమస్యను అభివృద్ధి చేయవచ్చు. అదనంగా, ధూమపానం లేదా ఊబకాయం , మునుపటి గాయాలు లేదా మధుమేహం , ఆర్థరైటిస్ వంటి సమస్యలను కలిగి ఉన్న వ్యక్తులు చేతులు , చేతుల్లో నొప్పిని కలిగి ఉంటారు. దీని కోసం, క్రమం తప్పకుండా స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయండి , మీ పని స్థలాన్ని మీకు సౌకర్యవంతంగా ఉంచండి. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు కూడా చేయించుకోండి.

## తిప్పతీగ ఆకు తింటే తిప్పలన్నీ మాయం..



తిప్పతీగ ఆయుర్వేదంలో చాలా పురాతనమైన ఔషధ మొక్క. దీని ఆకులు, కాండం రెండూ అనేక ఆరోగ్య సమస్యలకు మంచి ఔషధంగా పనిచేస్తాయి. ఈ మొక్కలో పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి.ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అనేక వ్యాధులను తగ్గించడంలో సహాయపడుతుంది.1. ఎముకలు: తిప్ప తీగను ప్రధానంగా ఎముకల బలహీనత, విరుగుడు గాయాలు (ఫ్రాక్చర్) సందర్భాలలో ఉపయోగిస్తారు. ఇది ఎముక కణాలను పునరుత్పత్తి చేస్తుంది. విరిగిన ఎముకలు మళ్లీ త్వరగా కుదించడానికి సహాయపడుతుంది. ఇందులో కాల్షియం, ఫాస్ఫరస్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇది ఎముకల కండరాలను బలపరుస్తుంది.2. జీర్ణక్రియ: తిప్ప తీగ ఆకులను జీర్ణ సమస్యలకు ఆయుర్వేద వైద్యంలో విరివిగా ఉపయోగిస్తారు. ఇది అజీర్ణం, గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఇందులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తాయి. తిప్ప తీగ ఆకుల ముద్దను తింటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది.3. బరువు తగ్గడం: బచ్చలి కూరను బరువు తగ్గించే ప్రక్రియలో కూడా ఉపయోగిస్తారు. ఈ మొక్కలో ఉండే కాంపౌండ్స్ కొవ్వును కరిగించి శరీరంలో కొవ్వు నిల్వలను తగ్గిస్తాయి. ఇది శరీరంలో జీవక్రియను పెంచుతుంది. తద్వారా క్యాలరీలు తక్కువగా ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇది సహాయపడుతుంది. 4. చక్కెర నియంత్రణ: తిప్పతీగ ఆకులు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. మధుమేహం ఉన్నవారికి ఇది ప్రధానంగా ఉపయోగపడుతుంది. ఈ మొక్కలోని రసాయనాలు ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను స్థిరంగా ఉంచుతాయి. అందువలన, ఇది మధుమేహం ప్రభావాన్ని తగ్గిస్తుంది. 5. కీళ్లనొప్పులు: తిప్ప తీగలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కీళ్ల నొప్పులను తగ్గిస్తాయి. కీళ్లనొప్పులు వంటి వ్యాధుల నివారణలో ఈ మొక్కను ఉపయోగించడం వల్ల శరీరంలోని కీళ్లలో మంట మరియు నొప్పులు తగ్గుతాయి. జాయింట్ సెన్సిటివిటీని తగ్గించడం ద్వారా జాయింట్ ఫ్లెక్సిబిలిటీని మెరుగుపరుస్తుంది. 6. చర్మ సమస్యలు: తిప్ప తీగ ఆకులు చర్మ సమస్యలకు ఉపయోగపడతాయి. ఇందులోని క్రిమినా శక లక్షణాలు కోతలు, కాలిన గాయాలు, చర్మ ఇన్ఫెక్షన్ల వంటి చర్మ సమస్యలను నివారిస్తాయి. ఆకును రసాన్ని తీసుకుని చర్మానికి రాసుకుంటే చర్మంపై జిడ్డు, మొటిమలు తగ్గుతాయి.

## అందం కోసం విలువైన రహస్యం పటిక

పటిక అనేది బహుముఖ సహజ నివారణ. పటికను మీరు సాధారణంగా కొన్ని షాపుల్లో చూసే ఉంటారు. ఈ పటికలో క్రిమి సంహారక గుణాలు కలిగి ఉండడంతో, గాయాలైనప్పుడు రక్తం కారిపోకుండా పటిక కాపాడగలదు. ఇందులోని పొటాషియం, అల్యూమినియం, సల్ఫేట్ అనే రసాయన పదార్థాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరిస్తాయి. ఇది జుట్టును శుభ్రపరచడంలో, శరీరంపై ముడుతలకు చికిత్స చేయడంలో, చెమటను నియంత్రించడంలో, చిగుళ్ల రక్తస్రావం నుండి ఉపశమనం పొందడంలో ఇంకా మూత్ర ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. పటికను దంతాలను శుభ్రపరచడానికి మరియు చిగుళ్ళను బలోపేతం చేయడానికి ఉపయోగిస్తారు. ఇది పంటి నొప్పిని కూడా తగ్గిస్తుంది. పటికను దంతాలను శుభ్రపరచడానికి, చిగుళ్ళను బలోపేతం చేయడానికి ఉపయోగిస్తారు. ఇది పంటి నొప్పిని కూడా తగ్గిస్తుంది. పటికలో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ఇది చర్మంపై ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది. పటిక నీటితో జుట్టు కడగడం వల్ల తలపై ఉన్న జుట్టులో ఉండే మురికి, పేలు వంటి తొలిగిపోతాయి. పటికను రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయం మీ జుట్టును కడగాలి. యూరిన్ ఇన్ఫెక్షన్ నుండి ఉపశమనం కలిగించేందుకు ప్రైవేట్ పార్ట్ లను శుభ్రం చేయడానికి పటిక నీరు ఉపయోగపడుతుంది.



పటిక పొడి శరీరంలో వాపు, నొప్పిని తగ్గించడంలో ఉపయోగపడుతుంది. ప్రభావిత ప్రాంతంపై దీన్ని పూయడం మంచిది. పటిక నీటిని ముఖానికి పట్టించడం వల్ల ముడతలు తగ్గుతాయి. రెగ్యులర్ గా ఉపయోగించడం వల్ల చర్మం బిగుతుగా, కాంతివంతంగా మారుతుంది. పటిక చెమట వాసనను తగ్గించడంలో సహాయపడుతుంది. పటిక నీటితో స్నానం చేయడం వల్ల చెమట సమస్య తగ్గుతుంది. పటిక నీటితో పుక్కిలించడం చిగుళ్ల నుండి రక్తస్రావం నుండి ఉపశమనం కలిగిస్తుంది. నోటి దుర్వాసనను కూడా తగ్గిస్తుంది.

# క్రికెట్ ప్రసారాల్లో కొత్త విప్లవం.. ఫిఫా టెక్నాలజీతో ఇండియా-ఆఫ్ఘన్ సిరీస్!

**భారత్-ఆఫ్ఘనిస్థాన్ టీ20 సిరీస్‌కు ఫిఫా ప్రపంచకప్ తరహా ప్రసారాలు**

**ప్రసారాల్లో ఏఐ కెమెరాలు, స్పైడర్‌క్యామ్, ఆగ్మెంటెడ్ రియాలిటీ వినియోగం**

**ప్రేక్షకులకు సరికొత్త వీక్షణ అనుభూతిని అందించడమే లక్ష్యమన్న ప్రొడ్యూసర్లు**

**సెప్టెంబర్ 13, 15, 17 తేదీల్లో ఢిల్లీ వేదికగా మూడు మ్యాచ్‌లు**







భారత్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య జరగబోయే టీ20 సిరీస్, క్రికెట్ ప్రసారాల చరిత్రలో ఒక కొత్త అధ్యాయాన్ని లిఖించబోతోంది. సెప్టెంబర్‌లో జరగనున్న ఈ సిరీస్‌ను, ఇటీవలి ఫిఫా ఫుట్‌బాల్ ప్రపంచకప్ తరహాలో అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ప్రసారం చేసేందుకు భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సిరీస్ ప్రసార హక్కులను దక్కించుకున్న ఐటీడబ్ల్యూ యూనివర్స్ సంస్థ, మునుపెన్నడూ లేని విధంగా వీక్షకులకు సరికొత్త అనుభూతిని పంచేందుకు సిద్ధమవుతోంది.క్రిక్‌బజ్ కథనం ప్రకారం.. ఈ సిరీస్ ప్రసారాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురానున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత స్టెబిలైజ్డ్ కెమెరాలు, వాల్యూమెట్రిక్ ఫ్రీ-వ్యూపాయింట్ టెక్నాలజీ, అత్యాధునిక స్పైడర్‌క్యామ్, అల్ట్రా-మోషన్, సినిమాటిక్ స్టోరీ టెల్లింగ్ వంటి ఫీచర్లను తొలిసారిగా ఒక ద్వైపాక్షిక సిరీస్‌లో ప్రవేశపెట్టనున్నారు. వీటికి అదనంగా క్విడిచ్ ఇన్నోవేషన్ ల్యాబ్స్ రూపొందించిన 'స్పాటియో' సిస్టమ్‌ను కూడా ఉపయోగించనున్నారు. ఈ టెక్నాలజీ సాయంతో డ్రోన్ ఫీడ్‌పై ఆగ్మెంటెడ్ రియాలిటీ గ్రాఫిక్స్‌ను జోడించి, ఆటగాళ్ల కదలికలను రియల్ టైంలో ట్రాక్ చేయవచ్చు. దీని ద్వారా ఫీల్డ్ ప్లేస్‌మెంట్, వ్యూహాలను చాలా వినూత్నంగా చూపించే అవకాశం ఉంటుంది.ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు జేమీ ఓక్‌ఫోర్డ్ దర్శకత్వం వహించనున్నారు. ఆయన 2002 నుంచి ప్రతి ఫిఫా ప్రపంచకప్‌లో పనిచేయడమే కాకుండా 2014 ఫుట్‌బాల్ ప్రపంచకప్ ఫైనల్‌కు కూడా డైరెక్టర్‌గా వ్యవహరించారు. "ఒక ద్వైపాక్షిక సిరీస్‌ను పూర్తిస్థాయి ఫిఫా ప్రపంచకప్ ప్రసార ప్రమాణాలతో నిర్మించడం ఇదే తొలిసారి. ప్రపంచకప్ ఫైనల్స్‌కు పనిచేసిన నిపుణులే ఈ సిరీస్‌కు పనిచేస్తారు" అని ఐటీడబ్ల్యూ యూనివర్స్ ఒక ప్రకటనలో పేర్కొంది. "ప్రేక్షకులకు మైదానంలో అత్యుత్తమ సీటులో కూర్చున్న అనుభూతిని అందించడమే మా లక్ష్యం" అని సంస్థ వ్యవస్థాపకుడు భైరవ్ శాంత్ స్పష్టం చేశారు. భారత్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య మూడు మ్యాచ్‌ల ఈ టీ20 సిరీస్ సెప్టెంబర్ 13, 15, 17 తేదీల్లో జరగనుంది. ఈ మ్యాచ్‌లన్నింటికీ ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదిక కానుంది. కాగా, ఈ సిరీస్‌కు ఆఫ్ఘనిస్థాన్ జట్టు అధికారిక ఆతిథ్య జట్టుగా వ్యవహరిస్తుండటం విశేషం.

# కుల్దీప్ యాదవ్‌పై వేటు?.. రెండో టెస్టులో అరంగేట్రానికి సిద్ధమైన 33 ఏళ్ల స్పిన్నర్!

**గాలే టెస్టులో విఫలమైన కుల్‌దీప్ యాదవ్**

**రెండో టెస్టులో అతడిపై వేటు తప్పదని ప్రచారం**

**కుల్దీప్ స్థానంలో ఆఫ్ స్పిన్నర్ సరాన్ష్ జైన్‌కు అవకాశం**

**కుల్‌దీప్‌కు మరో ఛాన్స్ ఇవ్వాలన్న మాజీ పేసర్ వెంకటేశ్ ప్రసాద్**

శ్రీలంకతో జరిగిన తొలి టెస్టులో 165 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించిన టీమిండియా సిరీస్‌పై కన్నేసింది. అయితే, ఈ గెలుపు ఉత్సాహంలో ఉన్నప్పటికీ, జట్టు కూర్పుపై యాజమాన్యం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ప్రదర్శనపై అసంతృప్తితో ఉన్న కెప్టెన్ శుభ్‌మన్ గిల్, కోచ్ గౌతమ్ గంభీర్.. కొలంబోలో జరగబోయే రెండో టెస్టుకు జట్టులో ఒక మార్పు చేసే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి.గాలే వేదికగా జరిగిన మొదటి టెస్టులో కుల్దీప్ యాదవ్ తేలిపోయాడు. 25 ఓవర్లు బౌలింగ్ చేసి 103 పరుగులు ఇచ్చి కేవలం ఒకే ఒక్క వికెట్ పడగొట్టాడు. ఇదే మ్యాచ్‌లో రవీంద్ర జడేజా, మానవ్ సుతార్ వంటి ఇతర లెఫ్టార్మ్ స్పిన్నర్లు అద్భుతంగా రాణించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. ఈ నేపథ్యంలో, కుల్‌దీప్‌ను పక్కనపెట్టి, అతడి స్థానంలో మధ్యప్రదేశ్‌కు చెందిన 33 ఏళ్ల ఆఫ్ స్పిన్నర్ సరాన్ష్ జైన్‌కు అరంగేట్రం చేసే అవకాశం ఇవ్వాలని జట్టు యాజమాన్యం యోచిస్తున్నట్లు సమాచారం.తొలి టెస్టులో భారత్ ముగ్గురు లెఫ్టార్మ్ స్పిన్నర్లతో (జడేజా, సుతార్, కుల్‌దీప్) బరిలోకి దిగింది. అయితే శ్రీలంక జట్టులో ఉన్న ఎడమచేతి వాటం బ్యాటర్లను ఎదుర్కోవడానికి ఒక రైట్ ఆర్మ్ ఆఫ్ స్పిన్నర్ ఉంటే జట్టుకు వైవిధ్యం లభిస్తుందని భావిస్తున్నారు. ఈ వ్యూహంలో భాగంగానే సరాన్ష్ జైన్‌ను సిరీస్‌కు ఎంపిక చేశారు. ఇప్పుడు అతడిని తుది జట్టులోకి తీసుకురావాలని యోచిస్తున్నారు. అయితే, ఈ మార్పుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. భారత మాజీ పేసర్ వెంకటేశ్ ప్రసాద్ దీనిపై స్పందిస్తూ, ఒక మ్యాచ్‌లో విఫలమైనంత మాత్రాన కుల్దీప్‌పై వేటు వేయడం సరికాదని అభిప్రాయపడ్డాడు. ఆటగాడిలో ఆత్మవిశ్వాసం నింపడానికి అతనికి మరో అవకాశం ఇవ్వాలని కెప్టెన్, కోచ్‌లకు సూచించాడు. ఆగస్టు 23 నుంచి కొలంబోలోని సింహళీస్ స్పోర్ట్స్ క్లబ్‌లో రెండో టెస్టు ప్రారంభం కానుంది.



# సచిన్ కంటే కోహ్లీనే శక్తివంతమైన ప్లేయర్: డివిలియర్స్

**ఆసియా బ్యాటర్ల శక్తిని ప్రపంచానికి సచిన్ చాటి చెప్పాడన్న డివిలియర్స్**

**సచిన్ వేసిన పునాదిని అందుకున్న కోహ్లీ జట్టును మరో స్థాయికి తీసుకెళ్లాడని ప్రశంస**

**సచిన్, కోహ్లీ నిర్మించిన బాటలో యువ ఆటగాళ్లు నడుస్తున్నారని వ్యాఖ్య**






సౌతాఫ్రికా క్రికెట్ దిగ్గజం ఏబీ డివిలియర్స్ టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై ప్రశంసల వర్షం కురిపించాడు. విదేశీ మైదానాల్లో, ముఖ్యంగా కఠినమైన టెస్టు పరిస్థితుల్లో భారత్ ఆధిపత్యం చెలాయించడంలో విరాట్ కోహ్లీ పాత్రే అత్యంత కీలకమని స్పష్టం చేశాడు. విదేశీ గడ్డపై జరిగిన టెస్టుల్లో సచిన్ టెండూల్కర్ కంటే కూడా విరాట్ కోహ్లీనే మరింత మెరుగైన, శక్తివంతమైన బ్యాటర్‌గా నిలిచాడని ప్రశంసించాడు.తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన డివిలియర్స్... ఆసియా వెలుపల స్వింగ్, తీవ్రమైన బౌన్స్ ఉండే పిచ్‌లపై ఆసియా బ్యాటర్లు కూడా శతకాలు బాది రాణించగలరని ప్రపంచానికి మొదటగా చూపించింది సచిన్ టెండూల్కర్ అని కొనియాడాడు. అయితే సచిన్ వేసిన ఆ బలమైన పునాదిని అందుకుని, విదేశాల్లో భారత జట్టు ప్రదర్శన స్థాయిని మరో రేంజ్‌కు తీసుకెళ్లి ఆధిపత్యం చలాయించేలా చేసింది మాత్రం కోహ్లీనే అని తేల్చి చెప్పాడు. సచిన్, విరాట్ వంటి దిగ్గజాలు నిర్మించిన ఈ బాటలోనే నేటి తరం యువ ఆటగాళ్లు నడుస్తున్నారని అభిప్రాయపడ్డాడు. కేఎల్ రాహుల్ వంటి అత్యుత్తమ సాంకేతికత కలిగిన బ్యాటర్లు విదేశాల్లో సాధించే సెంచరీలను కేవలం వంద పరుగులకే పరిమితం చేయకుండా 180 ప్లస్ భారీ స్కోర్లుగా మలచడంపై దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా సూచించాడు.

# భారత్ నా రెండో ఇల్లు: ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ షేన్ వాట్సన్

**భారత్‌ను తన రెండో ఇల్లుగా అభివర్ణించిన షేన్ వాట్సన్**

**ఆస్ట్రేలియా కంటే ఇండియాలోనే ఎక్కువ ప్రేమ, మద్దతు పొందానన్న షేన్ వాట్సన్**

**సిడ్నీలో భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వ్యాఖ్యలు**

**ఐపీఎల్ తన కెరీర్‌కు కీలక సమయంలో అద్భుతమైన వేదికనిచ్చిందని వెల్లడి**

ఆస్ట్రేలియా మాజీ స్టార్ ఆల్‌రౌండర్ షేన్ వాట్సన్ భారత్‌ను తన రెండో ఇల్లుగా అభివర్ణించాడు. సొంత దేశం ఆస్ట్రేలియా కంటే భారత్‌లోనే తనకు అత్యధిక ప్రేమాభిమానాలు, మద్దతు లభించాయని ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. సిడ్నీలోని భారత కాన్సులేట్ నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సందర్భంగా వాట్సన్ ఈ వ్యాఖ్యలు చేశాడు.భారత్‌లో క్రికెట్‌ను ఆరాధించే వారు సంఖ్య ఆస్ట్రేలియా కంటే ఎంతో అధికమని షేన్ వాట్సన్ పేర్కొన్నాడు. "భారత్‌లో నన్ను ఎవరూ పెద్దగా విమర్శించలేదని భావిస్తున్నాను. అక్కడ నాకు ఎప్పుడూ లభించే మద్దతు మరువలేనిది. ఆస్ట్రేలియాలో రాణించినప్పుడు ప్రశంసలు దక్కేవి, కానీ విఫలమైనప్పుడు విమర్శలు తప్పేవి కావు" అని వివరించాడు. భారత్‌తో పాటు ఇక్కడి ప్రజలతో తనకు విడదీయలేని అనుబంధం ఉందని, తన వ్యక్తిగత జీవితం, కెరీర్‌పై భారత్ చెరగని ముద్ర వేసిందని కొనియాడాడు.తాను 19 ఏళ్ల ప్రాయంలో తొలిసారి భారత్‌ను సందర్శించానని, అప్పటి నుంచి ఈ దేశం సాధిస్తున్న అద్భుత ప్రగతిని నిశితంగా గమనిస్తున్నానని వాట్సన్ గుర్తు చేసుకున్నాడు. తనకు భారతీయ శాఖాహార వంటకాలంటే ఎంతో మక్కువని కూడా వెల్లడించాడు. 2008లో ప్రారంభమైన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్), తన కెరీర్ కీలక దశలో ఉన్నప్పుడు ఒక అద్భుతమైన వేదికను కల్పించిందని కృతజ్ఞత చాటుకున్నాడు. కాగా, వాట్సన్ ఐపీఎల్‌లో 2008 నుంచి 2020 వరకు రాజస్థాన్ రాయల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, చెన్నై సూపర్ కింగ్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించిన విషయం తెలిసిందే.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## ఎందుకమ్మా ఏడుస్తున్నావని అడిగేవారు లేరు: నటి శ్రీలక్ష్మి



శ్రీలక్ష్మి .. వెండితెరపై దశాబ్దాలుగా హాస్యాన్ని పరుగులు తీయిస్తున్న గొప్ప నటి. 1980లో తెలుగు తెరకు పరిచయమైన శ్రీలక్ష్మి, అప్పటి నుంచి ఎన్నో విభిన్నమైన .. విలక్షణమైన పాత్రలను పోషిస్తూ వెళుతున్నారు. ఆమె చేసిన కొన్ని పాత్రలను ప్రేక్షకులు ఎప్పటికీ మరిచిపోలేరు. తరాలు మారుతున్నా, తన జోరును కొనసాగిస్తూనే ఉన్నారు. అలాంటి శ్రీలక్ష్మి తాజాగా 'సుమన్ టీవీ'తో మాట్లాడుతూ, తనకి సంబంధించిన అనేక విషయాలను గురించి ప్రస్తావించారు." నేను సినిమాలలోకి వస్తాననిగానీ .. ముఖ్యంగా హాస్యనటిగా పేరు తెచ్చుకుంటాననిగాని ఎంత మాత్రం ఊహించలేదు. మా ఫాదర్ చనిపోవడంతో, కుటుంబాన్ని నడపవలసిన బాధ్యత నాపై పడింది. అందువలన తప్పనిసరి పరిస్థితులలో నటనను మార్గంగా ఎంచుకోవలసి వచ్చింది. ఈ పాత్రను శ్రీలక్ష్మిగారైతే చాలా బాగా చేస్తారని దర్శకులు అనుకునే స్థాయికి రావడం కోసం చాలా కష్టాలు పడవలసి వచ్చింది. ఇంతకాలం నిలదొక్కుకోవడం వెనుక, ప్రేక్షకుల అభిమానం .. భగవంతుడి అనుగ్రహం ఉన్నాయనే నమ్ముతాను" అని అన్నారు. "జీవితంలో బాధ్యతలు మోయడంలోనే చాలా సమయం గడిచిపోయింది. ఒంటరిగా మిగిలిపోయానే అనే ఒక ఆలోచన అప్పుడప్పుడు వస్తూనే ఉంటుంది .. బాధను కలిగిస్తూనే ఉంటుంది. అలాంటి ఆలోచన వచ్చినప్పుడు, స్నేహితురాళ్లతో కలిసి సరదాగా బయటికి వెళతాను. ఎందుకంటే ఎందుకు ఏడుస్తున్నావని అడిగేవారే లేనప్పుడు బాధపడుతూ కూర్చుని ప్రయోజనం లేదు. జీవితం దేవుడిచ్చిన ప్రసాదం .. అందువల్లనే ఆత్మహత్యకి సంబంధించిన ఆలోచనలు ఎప్పుడూ రానీయలేదు" అని చెప్పారు.

### సూర్య మానసిక పోరాటాలు చూశాను: సక్సెస్ మీట్‌లో నటి రాధికా శరత్‌కుమార్ భావోద్వేగ వ్యాఖ్యలు

తాజాగా విడుదలైన 'విశ్వనాథ్ అండ్ సన్స్' చిత్రంతో కోలీవుడ్ స్టార్ హీరో సూర్య భారీ విజయాన్ని అందుకున్నారు. ఈ సినిమా విజయవంతమైన సందర్భంగా నిర్వహించిన సక్సెస్ మీట్‌లో సూర్యకు తల్లిగా నటించిన సీనియర్ నటి రాధికా శరత్‌కుమార్ పాల్గొని, ఆయన గురించి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఈ కథను సూర్య అంగీకరించారని తెలిసి తాను ఆశ్చర్యపోయానని రాధిక అన్నారు. సూర్య ఎదుర్కొన్న కష్టాలు, బాధలు, మానసిక పోరాటాలను తాను అత్యంత దగ్గర నుండి చూశానని తెలిపారు. సినిమాల్లో సవాళ్లు సాధారణమే అయినప్పటికీ, మానసిక పోరాటాలు వేరే స్థాయిలో ఉంటాయని, వాటిని అధిగమించిన సూర్యను చూస్తుంటే తనకు ఎంతో గర్వంగా ఉందని చెప్పారు. సూర్యను తన సొంత కుటుంబ సభ్యుడిగా భావిస్తానని రాధిక పేర్కొన్నారు. సూర్య ఎక్కువగా మాట్లాడే వ్యక్తి కాదని, మనసులోని భావాలను చాలా అరుదుగా కొందరితో మాత్రమే పంచుకుంటారని తెలిపారు. అలా సూర్య మనసు విప్పి మాట్లాడే ఆ కొద్దిమంది సన్నిహితుల్లో తాను ఒకరినని, ఆయనకు అప్పుడప్పుడు సలహాలు కూడా ఇస్తుంటానని వెల్లడించారు. ఇటీవల జరిగిన మరొక కార్యక్రమంలో సూర్య కూడా రాధికతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. తన సోదరుడు కార్తి అమెరికాలో చదువుకోవడానికి వెళ్లే క్రమంలో రాధిక ఆర్థిక సహాయం చేశారని, ఆ మేలును తమ కుటుంబం జీవితాంతం గుర్తుపెట్టుకుంటుందని సూర్య కృతజ్ఞతలు తెలిపారు. వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టిస్తోంది. కేవలం ఐదు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 150 కోట్లకు పైగా వసూళ్లను సాధించి, తమిళంలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల జాబితాలో నిలిచింది.





## విజయ్ దేవరకొండ ఫొటోకు రష్మిక క్రెడిట్.. వైరల్ అవుతున్న సరదా సంభాషణ

స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నల మధ్య సోషల్ మీడియా వేదికగా సాగిన ఒక సరదా సంభాషణ నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది. విజయ్ షేర్ చేసిన ఒక అందమైన ఫ్యామిలీ ఫోటోకు రష్మిక చేసిన ఫన్నీ కామెంట్ ప్రస్తుతం ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళితే, వర్షాల కారణంగా షూటింగ్ రద్దు కావడంతో విజయ్ దేవరకొండ తన నివాసంలో తల్లిదండ్రులు గోవర్ధన్ రావు, మాధవి దేవరకొండల మధ్య పడుకుని సేదతీరుతున్న ఫోటోను సోషల్ మీడియాలో పంచుకున్నాడు. "వర్షాల వల్ల షూటింగ్ రద్దయ్యింది. చిన్నప్పటి నా ఫేవరెట్ స్పాట్‌లో మధ్యాహ్నం నిద్ర దొరికింది" అని ఈ చిత్రానికి క్యాప్షన్ ఇచ్చాడు. అయితే, ఈ ఫోటో తీసింది తన భార్య రష్మిక మందన్నేనని పేర్కొంటూ ఆమెకు ఫోటో క్రెడిట్స్ ఇచ్చాడు. ఈ పోస్టుపై రష్మిక వెంటనే స్పందిస్తూ తన భర్తను సరదాగా ఆటపట్టించింది. "నేను ఇంటికి వచ్చాక నా పప్పీ ఐస్ (అమాయకపు చూపులు) చూడలేకే నాకు క్రెడిట్ ఇచ్చావా?" అంటూ ఫన్నీగా ప్రశ్నించింది. అంతేకాకుండా, ఇన్నేళ్లుగా తాను తీసిన మిగతా ఫోటోలకు కూడా క్రెడిట్ ఇవ్వాలని, తన ఫోటోగ్రఫీ నైపుణ్యాలను ప్రదర్శిస్తున్నానంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు నవ్వులు పూయిస్తున్నాయి. 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' చిత్రాలతో హిట్ పెయిర్‌గా గుర్తింపు పొందిన విజయ్, రష్మిక.. ఈ ఏడాది ఫిబ్రవరి 26న వివాహ బంధంతో ఒక్కటైన సంగతి తెలిసిందే. వివాహం తర్వాత వీరిద్దరూ కలిసి నటిస్తున్న తొలి చిత్రం 'రణబలి' త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. రష్మిక ఇటీవలే 'కాక్‌టెయిల్ 2'లో కనిపించగా, ప్రస్తుతం అల్లు అర్జున్ – అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'రాక' చిత్రంలో నటిస్తున్నారు.





## మీడియాతో మాట్లాడకుండా ఈడీ కార్యాలయం నుంచి వెళ్లిపోయిన నిధి అగర్వాల్

ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌ల ప్రమోషన్ కేసులో టాలీవుడ్ కథానాయిక నిధి అగర్వాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ED) షాక్ ఇచ్చింది. ఈ వ్యవహారానికి సంబంధించి అధికారుల ఎదుట హాజరైన ఆమెను ఈడీ బృందం సుమారు నాలుగు గంటల పాటు ప్రశ్నించింది. ప్రధానంగా 'జీత్ విన్' (JeetWin) లాంటి గేమింగ్ యాప్‌ల ప్రచారంలో ఆమె భాగస్వామ్యంపై అధికారులు లోతుగా దర్యాప్తు చేశారు. ఈ ఒప్పందాలకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లను పరిశీలించిన అధికారులు... ప్రమోషన్స్ కోసం ఆమె అందుకున్న భారీ పారితోషికం వివరాలు, ఆ నగదు హవాలా మార్గంలో వచ్చిందా లేక బ్యాంకింగ్ లావాదేవీల ద్వారా చెల్లించారా అనే అంశాలపై సుదీర్ఘంగా ప్రశ్నించినట్లు సమాచారం. దేశంలో వేల కోట్ల రూపాయల మనీ లాండరింగ్‌కు పాల్పడుతూ, అక్రమంగా విదేశాలకు నిధులు తరలిస్తున్న బెట్టింగ్ నెట్‌వర్క్‌లపై ఈడీ ఉక్కుపాదం మోపుతోంది. ఇందులో భాగంగానే ఈ యాప్‌లకు ప్రచారకర్తలుగా వ్యవహరించిన సినీ సెలబ్రిటీలు, సోషల్ మీడియా స్టార్లపై ప్రత్యేక దృష్టి పెట్టి వరుసగా నోటీసులు ఇస్తూ విచారిస్తోంది. విచారణ పూర్తయిన తర్వాత ఈడీ ఆఫీస్ నుంచి బయటకు వచ్చిన నిధి అగర్వాల్‌ను మీడియా ప్రతినిధులు చుట్టుముట్టినప్పటికీ, ఆమె ఏ ప్రశ్నకు సమాధానం ఇవ్వకుండా మౌనంగా తన కారులో వెళ్లిపోయారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2O23/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com